


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 157 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 31 మే 2025 | వెల : 2-00




- గ్లోబల్ లీడర్‌షిప్ కేంద్రమూ పెడుతున్నాం
- పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి
- వచ్చే జనవరి నాటికి అమరావతిలో
- తొలి క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రం
- టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ భాగస్వాములు
- వచ్చే 22 ఏళ్లకు ఇప్పుడే ప్రణాళికలు
- 15 శాతం వృద్ధి రేటే మా లక్ష్యం
- తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేర్చాలన్నదే మా విజన్
- గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల సాధన టార్గెట్
- సీమలో హైటెక్ పారిశ్రామిక కారిడార్
- అనకాపల్లిలో రూ.1.43 లక్షల కోట్లతో ఆర్సెల్లార్ స్టీల్ ప్లాంట్
- రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ
- గూగుల్‌తోనూ చర్చలు జరుపుతున్నాం
- మూడేళ్లలో అమరావతి మొదటి దశ పూర్తి
- ఢిల్లీ సీఐఐ ప్లీనరీలో చంద్రబాబు వెల్లడి

**స్వర్ణసాగరం న్యూఢిల్లీ**

'హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన నాకు ఇప్పుడు అమరావతి రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం వచ్చింది. గ్లోబల్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతున్నాం. ఇందులో పారిశ్రామికవేత్తలు కూడా భాగస్వాములు కావాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపిచ్చారు. శుక్రవారం ఢిల్లీలోని తాజ్ ప్యాలెసలో జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) వార్షిక వ్యాపార సదస్సు-2025లో 'ఆర్థికాభివృద్ధి-సుస్థిరత- ఆంధ్రప్రదేశ్ బ్లూప్రింట్' అనే అంశంపై జరిగిన ప్లీనరీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి ఎజెండాను వారికి వివరించారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర విజన్‌ను సాకారం చేసేందుకు పారిశ్రామికవేత్తలు తరలిరావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ధీమా వ్యక్తంచేశారు. 2026 జనవరి నాటికి భారత్‌లో తొలి క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రాన్ని అమరావతిలో నెలకొల్పనున్నట్లు ప్రకటించారు. ఇందులో టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ కంపెనీలు పాలుపంచుకుంటున్నాయని తెలిపారు. భావి నేతలకు శిక్షణ ఇచ్చే ఉద్దేశంతో అమరావతిలోనే గ్లోబల్ లీడర్‌షిప్ కేంద్రాన్ని నెలకొల్పుతున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ఐసీఈ)-2024 విధానం కింద గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాయలసీమలో ఏడాదికి రూ.5 లక్షల కోట్లను ఆకర్షించే హైటెక్ పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పరుస్తున్నామని చెప్పారు. ఐటీ పరిజ్ఞానం క్రమంగా పరిపక్వమవుతూ నేడు ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సీసీటీవీ, డ్రోన్ల యుగానికి చేరుకున్నామని, రియల్ టైం డేటాను సమర్థంగా సమకూర్చుకుంటున్నామని తెలిపారు. బిల్ మిలిందా గేట్స్ సహకారంతో కుప్పంలో ఆరోగ్య సంరక్షణలో ఏఐని వినియోగిస్తున్నామని చెప్పారు. తనను అన్యాయంగా జైలుపాల్జేసినప్పుడు 80 దేశాల్లో సాంకేతిక వృత్తినిపుణులు నిరసన తెలిపారని ప్రస్తావించారు. ప్రపంచంలో భారత్‌ను ఆర్థిక శక్తిగా రూపుదిద్దేందుకు ప్రధాని మోదీ కృషిని.. తీసుకుంటున్న చర్యలను వివరించారు.

**మీరూ వచ్చి చేరండి..**

అనకాపల్లిలో రూ.1.43 లక్షల కోట్లతో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ, విశాఖపట్నంలో టీసీఎస్ వంటివి రాబోతున్నాయని సీఎం తెలిపారు. 'శ్రీసిటీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ భారీఎత్తున పెట్టబడులు పెడుతోంది. గూగుల్ వంటి ప్రఖ్యాత సంస్థలతో కూడా చర్చలు జరుపుతున్నాం. గ్రీన్‌ఎనర్జీలో భాగంగా విశాఖలో ఎన్టీపీసీ-ఎన్ రెడ్‌క్యాప్ రూ.1.85 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతున్నాయి. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటుచేస్తున్నాం. లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకు హైటెక్ పారిశ్రామిక కారిడార్‌ను నెలకొల్పుతున్నాం. రక్షణ, ఉపగ్రహాలు, ఆటోమొబైళ్ల ఉత్పత్తిపై దృష్టి కేంద్రీకరించాం. రేవులు, విమానాశ్రయాలు, జలమార్గాలు, రహదారులను అనుసంధానం చేస్తున్నాం. పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)తో పాటు ప్రజల భాగస్వామ్యాన్నీ నెలకొల్పుతున్నాం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో స్కిల్ డెవల్‌పమెంట్ కేంద్రాలు, పారిశ్రామిక పార్కులను ఏర్పరుస్తున్నాం. అరకు కాఫీ వంటి గ్లోబల్ బ్రాండ్‌లను ప్రోత్సహిస్తున్నాం. రాజధాని అమరావతి మొదటి దశను మూడేళ్లలోపే పూర్తిచేసి, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేస్తాం. విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ప్రమోట్ చేస్తున్నాం. వచ్చే 22 ఏళ్లకు ఇప్పుడే ప్రణాళికలు చేస్తున్నాం. 15 శాతం వృద్ధి రేటు సాధించడమే మా లక్ష్యం. తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేర్చాలన్నదే మా విజన్' అని వివరించారు.

**మంచి విధానాలుంటే తిరుగులేదు..**

పాలనలో అత్యుత్తమ విధానాలు అవసరమని.. మంచి విధానాలు ఉంటే భారత్‌ను ఎవరూ చేరుకోలేరని చంద్రబాబు స్పష్టం చేశారు. - మిగతా3లో



## తిరుమలకు మరింత
# మెరుగైన భద్రత

**అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేలా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీం**

**భద్రతా సమీక్షలో డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా**

**తిరుమల**

దేశంలో ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తిరుమల ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని మెరుగైన భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయడం చాలా అవసరమని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా అభిప్రాయపడ్డారు. తిరుమల భద్రతపై డీజీపీ, టీటీడీ ఈవో శ్యామలరావు సమక్షంలో శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. తిరుపతి ఎస్పీ, టీటీడీ ఇన్‌చార్జి సీవీఎస్వో హర్షవర్ధనరాజు భద్రతా పరమైన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం భద్రతాపరంగా తీసుకోవాల్సిన చర్యలపై డీజీపీ సూచనలు చేశారు. ఏపీఎస్పీ, డీఏఆర్, ఎస్పీఎఫ్, హోంగార్డు, సివిల్ పోలీసు, టీటీడీ విజిలెన్స్‌తో పాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీమ్ ఏర్పాటుపై దృష్టి సారించాలని చెప్పారు. సెక్యూరిటీ ఏజెన్సీలకు స్థిరమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించాలన్నారు. అలిపిరి వద్ద బహుళస్థాయి వాహన తనిఖీ వ్యవస్థ, డిఫెన్స్ ఏజెన్సీలతో కలిసి సెన్సర్ ప్లే సిస్టమ్, ఆధునిక భద్రతా పరికరాలు, సైబర్ భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత భద్రతా వైఫల్యాలపై చర్చించారు. గతంలో తాను హోంశాఖ ప్రధాన కార్యదర్శి హోదాలో తిరుమలలో పర్యటించి ప్రతిపాదించిన కొన్ని ముఖ్య అంశాలపై కూడా డీజీపీ సమీక్షించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ.. - మిగతా3లో



# మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..

- పహల్గాం ఉగ్రదాడిపై ప్రధాని మోదీ
- ఆపరేషన్ సిందూర్‌లో మన దళాలు నిమిషాల వ్యవధిలో మెరుపు వేగంతో వారిని అణిచేశాయి
- పాక్ ఉగ్రస్థావరాల్ని నేలమట్టం చేయడమే కాదు, నిమిషాల వ్యవధిలోనే పాక్ వైమానిక స్థావరాల్ని ధ్వంసం చేశాయి
- పాకిస్తాన్‌తోపాటు ప్రపంచ దేశాలు ఆపరేషన్ సిందూర్ పవర్‌ని చూశాయి
- ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల చరిత్ర ముగిసిపోతుంది.



# ప్రపంచ సుందరి.. తెలిసేది.. నేడే..



- రూ. 8.5 కోట్ల నగదు.. 1770 వజ్రాల కిరీటం
- ప్రపంచ సుందరికి అందే నజరానాలు..
- ఏడాదిపాటు ఉచితంగా ప్రపంచ యాత్ర
- ప్రకటనలు, సినిమాల్లో అవకాశాలు మరెన్నో..
- ప్రస్తుతం పోటీలో 40 మంది
- ప్రపంచం దృష్టి అంతా హైదరాబాద్ పైనే..
- 150కిపైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం
- నేడే మిస్ వరల్డ్ ఫైనల్


**స్వర్ణసాగరం హైదరాబాద్,**

అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రపంచ సుందరి విజేత ఎవరో నేడే తేలిపోనుంది. హైటెక్స్‌లో శనివారం సాయంత్రం 5.30 గంటలకు ప్రపంచ సుందరి పోటీల తుది ఘట్టం మొదలుకానుంది. ప్రపంచ సుందరి విజేతకు మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.8.5 కోట్లు) నగదుతోపాటు 1,770 వజ్రాలతో కూడిన తెల్ల బంగారు కిరీటం దక్కనుంది. అంతేకాదు మిస్ వరల్డ్ బ్రాండ్ అంబాసిడర్ హోదాలో ఏడాది పాటు ప్రపంచమంతా ఉచితంగా పర్యటించే అవకాశం లభిస్తుంది. అదే సమయంలో అంతర్జాతీయ స్థాయిలో వాణిజ్య ప్రకటనలు, సినిమాల్లో అవకాశాలతో మరెన్నో నజరానాలు దక్కుతాయి. - మిగతా3లో



## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి
# కూటమి ప్రభుత్వం కట్టుపడి ఉంది

- గిరిజనుల సమస్య తీరిందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఎన్నికల హామీ మేరకు లక్కవరం నుంచి చీడిగొండ వరకూ రూ.87.19 లక్షల వ్యయంతో 1.01కి.మీ. రహదారి నిర్మాణం




# భారత్‌ను ఆపాలని పాక్ ప్రపంచ దేశాలను వేడుకుంది

- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్
- 'మన దేశం శక్తిమంతమైన దాడులు చేయడంతో భారత్‌ను ఆపాలని పాకిస్థాన్ ప్రపంచదేశాలను వేడుకుంది
- మన నిబంధనల ప్రకారమే సైనిక చర్యలను ఆపేశాం
- ఆపరేషన్ సమయంలో నేవీ పాత్ర అద్భుతమైనది

# వెన్నుపోటు దినంగా జూన్ 4

## పోస్టర్ ఆవిష్కరించిన వైఎస్సార్‌సీపీ నేతలు



- ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు
- అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీనీ పూర్తిగా అమలు చేయలేదు
- సపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు
- చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జూన్ 4న 'వెన్నుపోటు దినం' పేరుతో నిరసనలు
- నియోజకవర్గాల్లో ప్రజలతో కలిసి అధికారులకు వినతిపత్రాల సమర్పణ
- ఈ నిరసనలతో చంద్రబాబు కళ్ళు తెరిపిస్తాం: సజ్జల

**స్వర్ణసాగరం తాడేపల్లి**

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమం పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. - మిగతా3లో

# బీఎస్‌ఎఫ్ దెబ్బకు.. పాక్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే!



- సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయి
- బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉంది
- భారత సరిహద్దులో ఎటువంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లే
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

# రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు



- పభుత్వానికి మంచిపేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలి
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరకులు పంపిణీ
- ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరకుల పంపిణీ పూర్తి చేయాలి

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..



**పాట్నా:** పహల్గాం నిందితుల్ని మట్టిలో కలిపేస్తానని ఆరోజు మాట ఇచ్చా.. ఇచ్చిన మాట ప్రకారం ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదాల్ని హతమార్చాం' అని ప్రధాని మోదీ అన్నారు. శుక్రవారం ప్రధాని మోదీ బీహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి బీహార్‌లో పర్యటించిన సమయంలో మీకు హామీ ఇచ్చా. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడింది. వాళ్ల వెనకున్నది ఎంతటి వారినైనా ఉపేక్షించబోనని. మీకు మాట ఇచ్చినట్లుగా ఆపరేషన్ సిందూర్‌తో పహల్గాం ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపాం. ఆ నాడు మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని బీహార్ గడ్డపై అడుగుపెట్టా. ఆపరేషన్ సిందూర్‌లో మన దళాలు నిమిషాల వ్యవధిలో మెరుపు వేగంతో వారిని అణిచేశాయి. పాక్ ఉగ్రస్థావరాల్ని నేలమట్టం చేయడమే కాదు, నిమిషాల వ్యవధిలోనే పాక్ వైమానిక స్థావరాల్ని ధ్వంసం చేశాయి. పాకిస్తాన్‌తోపాటు ప్రపంచ దేశాలు ఆపరేషన్ సిందూర్ పవర్‌ని చూశాయి. ఉగ్రవాదంపై మా పోరు ఆగదు. ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల చరిత్ర ముగిసిపోతుంది. చాలా జిల్లాలు మావోయిస్టుల ప్రభావం నుంచి బయటపడ్డాయి. ఇది నయా భారత్. ఇదే భారత్‌కు కొత్త బలం అని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేస్తాం.. పహల్గాం ఉగ్రదాడి తర్వాత బీహార్‌లో ప్రధాని మోదీ "మిత్రులారా.. బిహార్ గడ్డపై నుంచి మొత్తం ప్రపంచానికి చెబుతున్నా. ఉగ్రవాదులు, వారికి మద్దతిస్తున్నవారిని మట్టిలో కలిపేస్తాం. వాళ్లు ఎక్కడ దాగి ఉన్నా సరే గుర్తించి, బంధించి, శిక్షిస్తాం. ప్రపంచం అంచుల దాకా వారిని వేటాడుతాం. కలలో కూడా ఊహించలేని విధంగా శిక్ష విధిస్తాం. ఉగ్రవాదులెవరూ తప్పించుకోలేరు. ముష్కర మూకలను చట్టం ముందు నిలబెట్టడం తథ్యం. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం కుట్రదారుల వెన్నువిరచడం ఖాయం. శిక్ష తప్పనిసరిగా ఉంటుందన్న సంగతి గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో మన దేశమంతా ఒకే మాటపై ఉంది. మానవత్వాన్ని విశ్వసించే వారంతా మన వెంటే ఉన్నారు. ఉగ్రవాదుల హేయమైన చర్య మనసున్న ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోంది. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారికి దేశమంతా మద్దతుగా నిలుస్తోంది. ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదు. ఈ ప్రతికూల సమయంలో మనకు అండగా నిలిచిన ప్రపంచ దేశాల నేతలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా" అని ప్రధాని మోదీ అన్నారు.

# భారత్‌ను ఆపాలని పాక్ ప్రపంచ దేశాలను వేడుకుంది




**ఇంటర్నెట్‌డెస్క్:** భారత నౌకాదళానికి చెందిన విమాన వాహకనౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను శుక్రవారం కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన అక్కడి అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'మన దేశం శక్తిమంతమైన దాడులు చేయడంతో భారత్‌ను ఆపాలని పాకిస్థాన్ ప్రపంచదేశాలను వేడుకుంది. మన నిబంధనల ప్రకారమే సైనిక చర్యలను ఆపేశాం. ఆపరేషన్ సమయంలో నేవీ పాత్ర అద్భుతమైనది. పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాద స్థావరాలను వైమానిక దళం నేలమట్టం చేసింది. అదే సమయంలో మన నావికాదళం సముద్రంలో చూపిన సంసిద్ధత పాక్ నావికాదళాన్ని ఎక్కడికీ కదలనీయకుండా చేసింది. మీ ముందస్తు మోహరింపుతో పాక్ ధైర్యంపై దెబ్బకొట్టారు. మీరు పాక్‌పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదు. మీ సన్నద్ధతే దాయాదికి గట్టి హెచ్చరిక. భారత నావికాదళ శక్తిని, సైనిక చర్యలను, సామర్థ్యాలను చూసి శత్రుదేశం భయాందోళనకు గురైంది' అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని.. ఇచ్చింది విరామమేనని పేర్కొన్నారు. పాక్ మరో తప్పు చేస్తే ఈసారి కోలుకునే అవకాశమే లేకుండా గట్టిగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించి పాక్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే పాక్ ప్రతిస్పందనను నావికాదళం పసిగట్టి.. తమ సంసిద్ధతను గణనీయంగా పెంచడానికి పలు చర్యలు తీసుకుంది. పాక్‌లోని కరాచీ పోర్టు లక్ష్యంగా ఐఎన్ఎస్ విక్రాంత్ బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను మోహరించింది.

# పాక్‌లో ఉగ్రవాదులు హతమైతే సంతాపమా?



ఇంటర్నెట్‌డెస్క్: ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియా కు వెళ్లింది. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఉగ్రవాద దాడుల బాధితులపై సానుభూతి వ్యక్తపరచకుండా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడం మమ్మల్ని నిరాశ పరిచింది. మా ఆత్మరక్షణ హక్కును మాత్రమే మేము వినియోగించుకున్నాం. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులను గురించి కొలంబియా అధికారులతో వివరంగా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశం కూడా అనేక ఉగ్రదాడులను చూసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించింది. పాకిస్థాన్ తన సైనిక పరికరాలను వారి రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి కోసం వినియోగిస్తోంది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే మా విధానాలు ఉంటాయి' అని థరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడి వెనక పాక్ ప్రాయోజిత ఉగ్రవాదం ఉందనడానికి భారత్ వద్ద కచ్చితమైన ఆధారాలున్నాయని థరూర్ వెల్లడించారు. ఈసందర్భంగా పాక్‌లోని మొత్తం రక్షణ పరికరాల్లో 81శాతం చైనా నుంచి అందుతున్నవేనని తెలిపారు.

**ముష్కరులను ఎగదోస్తే ఉగ్ర నరసింహావతారమే**

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవిక దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత్ ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించి.. పాక్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. ఈ దాడుల్లో 170 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. దీనికి పాక్ సైన్యం స్పందించి.. మనపై ప్రతిదాడులకు దిగింది. వాటిని మన బలగాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయి. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతుంది.

# యూపీలో దారికొస్తున్న నేరస్తుల ముఠాలు



**లక్నో :** యూపీ పోలీసులు మరోసారి నేరస్థులపై తమ వైఖరిని కఠినతరం చేశారు. గత 24 గంటల్లోనే పోలీసులు 14 ఎన్‌కౌంటర్‌లు నిర్వహించారు. వీటిలో లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు చెందిన ఒక పేరు మోసిన నేరస్థుడిని పోలీసులు హతమార్చగా, మిగిలిన 13 కేసుల్లో నేరస్థులను కాళ్లపై కాల్చి పట్టుకున్నారు. పోలీసుల ఈ చర్య కారణంగా నేరస్థులలో భయాందోళనలు నెలకొన్నాయి. పరిస్థితి ఎలా ఉందంటే, పదుల సంఖ్యలో నేరస్థులు చేతులు పైకెత్తి పోలీసుల ముందు లొంగిపోయారు. లారెన్స్ గ్యాంగ్ దుండగుడు నవీన్‌ను ఉత్తరప్రదేశ్ పోలీసుల ఎస్‌టిఎఫ్, ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ఎన్‌కౌంటర్ జరిగింది. నవీన్ లారెన్స్ గ్యాంగ్‌లో షార్ప్ షూటర్. అతనిపై ఢిల్లీ, యుపిలో అర డజనుకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలోనే యుపి ఎస్టీఎఫ్ కు ఒక సమాచారం అందింది. ఆపై ఢిల్లీ పోలీసులతో కలిసి ఎస్టీఎఫ్ హాపూర్ లోని కొత్వాలి ప్రాంతంలో ఈ నేరస్థుడిని చుట్టుముట్టింది. ఈ సమయంలో, నవీన్ పోలీసు బృందంపై కాల్పులు జరిపాడు. కానీ అప్పటికే అప్రమత్తమైన పోలీసు బృందం ప్రతీకారం తీర్చుకుని అతన్ని చంపింది. యుపి పోలీసులు రాజధాని లక్నో నుండి ఎన్‌కౌంటర్ ప్రారంభించారు. ఇక్కడ పోలీసులకు ఒక రహస్య నేరస్థుడు కమల్ కిషోర్ గురించి ఒక సమాచారం అందింది. అతను 5 సంవత్సరాల అమాయక బాలికపై అత్యాచారం చేసి పరారీలో ఉన్నాడు. అందించిన సమాచారం ప్రకారం, మదేగంజ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో పోలీసులు అతన్ని చుట్టుముట్టడానికి ప్రయత్నించారు. ఈ సమయంలో, ఈ నేరస్థుడు పోలీసులపై కాల్పులు జరుపుతూ పారిపోయేందుకు యత్నించాడు. ఈ పరిస్థితిలో, పోలీసులు కూడా ప్రతీకార కాల్పులు జరిపి అతన్ని పట్టుకున్నారు. సీతాపూర్ జిల్లాలోని కామియాపూర్ నివాసి అయిన ఈ నేరస్థుడు ఇక్కడి ఆనకట్ట సమీపంలోని మురికివాడల్లో నివసిస్తున్నాడు. మరోవైపు, ఘజియాబాద్ పోలీసులు ముఖాముఖి ఎన్‌కౌంటర్‌లో పేరుమోసిన దొంగను కూడా పట్టుకున్నారు. జలౌన్ నేరస్థులలో పోలీసుల భయం కనిపించింది. ఇక్కడ కొంచ్‌లోని నవీన్ జ్యువెలర్స్ దుకాణంలో దోపిడీకి పాల్పడిన ఇద్దరు నేరస్థులను పోలీసులు చుట్టుముట్టారు. పోలీసులు ఈ నేరస్థులను లొంగిపోవాలని కోరారు. కానీ రాజేంద్ర కుష్వాహా కుమారుడు గోలు అలియాస్ అజయ్ కుష్వాహా అనే నేరస్థుడు పోలీసులపై కాల్పులు జరిపాడు. అటువంటి పరిస్థితిలో, పోలీసులు కూడా కాల్పులు జరిపారు. అయితే అజయ్ కాలిపై తూటా దిగింది. అతనిపై కాల్పులు జరపడం చూసి, అతని స్నేహితుడు రాము కుష్వాహా వణికిపోయాడు. అతనే చేతులు పైకెత్తి లొంగిపోయాడు. యుపి పోలీసుల అనేక ఇతర జిల్లాల్లో ఎన్‌కౌంటర్ కు పాల్పడ్డారు. ఉన్నావ్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పోలీసులు ఒక నేరస్థుడిని అరెస్టు చేశారు. అయితే మరో ఇద్దరు నేరస్థులు తప్పించుకోగలిగారు. అదేవిధంగా, బులంద్‌షహర్‌లో, 6 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని ఖుర్జా దేహత్ పోలీసులు ఎన్‌కౌంటర్ సమయంలో అరెస్టు చేశారు. బాగ్‌పత్ పోలీసులు ఇద్దరు చైన్ స్నాచర్లను అదుపులోకి తీసుకున్నారు. బుధవారం రాత్రి, ఆగ్రా పోలీసులు ఒక నేరస్థుడిని కాలిపై కాల్చి పట్టుకున్నారు. మరోవైపు, ఝాన్సీలో, మాత్ కొత్వాలి పోలీసులు రూ. 25,000 బహుమతిని ప్రకటించిన నేరస్థుడిని ఎదుర్కొన్నారు. అదే సమయంలో, బల్లియా పోలీసులు ఒక గంట వ్యవధిలో రెండు ఎన్‌కౌంటర్లలో ఇద్దరు నేరస్థులను అరెస్టు చేశారు. సహారన్‌పూర్ భట్టా మునిమ్‌ను దోచుకున్న దుండగులను ఉత్తరప్రదేశ్‌లోని షామ్లి యూనిట్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో పట్టుకున్నారు. ఇదిలా ఉండగా, ఎన్‌కౌంటర్ సమయంలో హాపూర్ పోలీసులు నలుగురు దుండగులను అరెస్టు చేశారు. నేరస్థులలో ఒకరి కాలులో బుల్లెట్ దిగింది. కాగా, మరో నేరస్థుడు కాల్చి చంపారన్న భయంతో లొంగిపోయాడు. మరోవైపు, ముజఫర్ నగర్‌లో, పోలీసులు ముగ్గురు దుండగులను కాలిపై కాల్చి అరెస్టు చేశారు. అదే క్రమంలో, లక్నోలోని అలంబాగ్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో ఒక నేరస్థుడిని అరెస్టు చేశారు.

## బీఎస్ఎఫ్ దెబ్బకు..
## పాక్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే!



**ఇంటర్నెట్ డెస్క్:** పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు కురిపించారు. ఇటీవల చేపట్టిన సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. "ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంతకాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటువంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు.

**త్వరలో ప్యాకేజీ..**


జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీవల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటుంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

## సీబీఐ వలలో ఈడీ డిప్యూటీ డైరెక్టర్ రఘువంశీ



**ఒడిశా:** లంచం తీసుకుంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) డిప్యూటీ డైరెక్టర్ రఘువంశీ సీబీఐ వలకు చిక్కారు. రూ.20 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు 2013 బ్యాచ్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) అధికారి అయిన రఘువంశీ, ఓ మైనింగ్ కేసుకు సంబంధించి.. భువనేశ్వర్‌కు చెందిన ఓ వ్యాపారి వద్ద నుంచి రూ. 20 లక్షల లంచం తీసుకుంటూ సీబీఐకి చిక్కారు. ఏడాదిన్నరగా రఘువంశీ భువనేశ్వర్ జోనల్ కార్యాలయంలో ఈడీ డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రఘువంశీని అరెస్ట్ చేసిన అధికారులు.. భువనేశ్వర్‌లోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో విచారిస్తున్నారు.

## నన్ను బెదిరించి క్షమాపణలు చెప్పించలేరు



**ఢిల్లీ:** కన్నడ భాష వివాదంపై ప్రముఖ నటుడు కమల హాసన్ స్పందించారు. కన్నడ భాష వివాదంపై క్షమాపణలు చెప్పేందుకు నిరాకరించారు. నన్ను బెదిరించి క్షమాపణ చెప్పించలేరు. కన్నడపై నా ప్రేమ నిజం. అజెండా ఉన్నవారికి మాత్రమే నా మాటలపై అభ్యంతరం' అని వ్యాఖ్యానించారు. కన్నడ సినిమాలపై ఇటీవల చేసిన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలనే డిమాండ్లను కమల్ హాసన్ శుక్రవారం తోసిపుచ్చారు. తాను తప్పు చేసి ఉంటేనే క్షమాపణ చెబుతానని, ప్రస్తుత వివాదం అలాంటి కాదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది తన జీవన విధానం. దీనిలో ఇతరులు జోక్యం చేసుకోవద్దని కోరారు. తప్పు చేస్తే నేనే క్షమాపణ చెబుతాను. నేను తప్పు చేయకపోతే క్షమాపణ చెప్పను. ఇది నా జీవనశైలి. దయచేసి దాన్ని చెడగొట్టకండి. మనదేశం ప్రజాస్వామ్య దేశం. నేను చట్టం. న్యాయాన్ని నమ్ముతాను' అని ఆయన అన్నారు

## అపార్ట్‌మెంట్ కిటికీ నుంచి 500 నోట్ల వర్షం..
## ఏమైందో తెలిసే లోపే ట్విస్ట్..



**భువనేశ్వర్:** ఒక ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో ఆదాయానికి మించిన ఆస్తులు బయటపడ్డాయి. భారీ అవినీతి తిమింగలం విజిలెన్స్‌కు చిక్కింది. విజిలెన్స్ అధికారులు తన ఇంటికి వస్తున్నారన్న విషయం తెలుసుకుని సదరు అధికారి.. ఇంట్లోని నోట్ల కట్టలను కిటికీలోంచి బయటపడేశాడు. ఆ కరెన్సీ నోట్ల వర్షంతో స్థానికులు అవాక్కయ్యారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలో బైకుంఠనాథ్ సారంగి చీఫ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారులు.. సోదాలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం ఉదయం నుంచి ఒడిశాలోని అంగుల్, భువనేశ్వర్, పూరిలోని పిపిలి సహా మొత్తం ఏడు ప్రాంతాల్లోని సారంగి నివాసాలు, కుటుంబ సభ్యులు, సన్నిహితుల ఇళ్లలో అధికారులు ఏకకాలంలో దాడులు చేపట్టారు.

# అమరావతికి ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

'ప్రస్తుతం ఉత్పత్తుల నాణ్యతపై మనం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో మన పరిశ్రమలు, ఐటీ ఉత్పత్తులు ఉంటేనే రాణించగలం. గతంలో ఎంటర్‌ప్రెన్యూర్స్ అంటే ఆంధ్రాప్రెన్యూర్స్ అనే పేరుంది. ఇప్పుడు భారత ప్రజలంటేనే ఎంటర్‌ప్రెన్యూర్ అనే పేరు వచ్చింది. సంపద సృష్టిలో స్టార్టప్ కంపెనీలు కీలకం. దీనికి అనుగుణంగా ఏపీలో విధానాలను రూపొందిస్తున్నాం' అని తెలిపారు.

**వివిధ ప్రశ్నలకు సమాధానమిస్తూ..**

ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై సమావేశంలో పలువురు అడిగారు. వారి ప్రశ్నలకు చంద్రబాబు సమాధానాలిచ్చారు. 'నైపుణ్యమున్న మానవ వనరులు మనకు చాలా అవసరం. నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీలోనూ కొన్ని ఉత్తమ విద్యాసంస్థలు వస్తున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) కాలంలో స్మార్ట్ వర్క్ అనేదే కీలకం. బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో ఆరోగ్యం, వ్యవసాయంలాంటి అంశాలపై పనిచేస్తున్నాం. సాంకేతికత ఉంటేనే సరిపోదు దానిని క్షేత్రస్థాయిలో అమలుపరిస్తేనే ఫలితాలు వస్తాయి. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ లాంటివారి నుంచి ఆలోచనలను తీసుకుని నైపుణ్యాభివృద్ధి చేస్తున్నాం. సముద్రంలోకి వృధాగా పోయే 2 వేల టీఎంసీల నీటి నుంచి 200 టీఎంసీలను సద్వినియోగం చేసుకునేలా పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు తలపెట్టాం. వంశధార నుంచి పెన్నా వరకూ నదుల అనుసంధానం చేయాలని సంకల్పించాం. పర్యాటక రంగంలో వచ్చే ఐదేళ్లలో 50 వేల హెూటల్ గదులు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అమరావతిలో వివిధ నిర్మాణాలు జరగాల్సి ఉంది. పీ-4-జీరో పావర్టీ వంటి కార్యక్రమాలతో ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేలా కృషి చేస్తున్నాం' అని తెలిపారు. చంద్రబాబు ప్రసంగం పూర్తికాగానే పారిశ్రామికవేత్తలందరూ లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ, అధ్యక్షుడు సంజీవ్ పూరి ఆయన్ను సత్కరించారు.



**నేడు కోనసీమకు సీఎం**

సీఎం చంద్రబాబు శనివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. సీఎం పర్యటన కోసం జిల్లా యంత్రాంగం విస్తృతస్థాయిలో ఏర్పాట్లను పూర్తిచేసింది. శనివారం ఉదయం చంద్రబాబు నేరుగా ఉండవల్లిలోని స్వగృహం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 11.45 గంటలకు ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరకుంటారు. సీహెచ్ గున్నేపల్లి, కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో సుమారు ఐదు గంటలపాటు పాల్గొంటారు. సాయంత్రం బయలుదేరి ఉండవల్లికి హెలికాప్టర్‌లో వెళ్తారు.

# వెన్నుపోటు దినంగా జూన్ 4..

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ ఒక్కరోజు కూడా ప్రజల గురించి ఆలోచన చేయని ఒక దుర్మార్గమైన పాలనను దేశంలోనే మొదటిసారిగా చూస్తున్నామని అన్నారు. ఈ వంచనను ప్రశ్నిస్తూ వైఎస్సార్‌సీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసనలతో ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లు తెరిపిస్తామని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే.. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు తమ నిరంకుశ, అరాచక విధానాలను పరిచయం చేసింది. కూటమి పార్టీలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదీకి ఏడాది అవుతోంది. ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా, అడ్డంగా ప్రజలను మోసం చేయడం చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదు. దానిని ప్రశ్నించకుండా రాష్ట్రంలో ప్రభుత్వమే భయోత్పాతాన్ని సృష్టించిన చరిత్ర కూడా ఎప్పుడూ ఎవరూ చూసి ఉండరు. అధికారంలో వచ్చిన తొలి రోజు నుంచే ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతూ, ఏడాదిలోనే తొంబై తొమ్మిదిశాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌ది. అలాగే విప్లవాత్మక వ్యవస్థలను సృష్టించి, ఆచరణలోకి తీసుకువచ్చి, ప్రజల వద్దకే సుపరిపాలనను తీసుకువెళ్ళి అందించి చరిత్ర సృష్టించారు. దానికి భిన్నంగా ఆ వ్యవస్థలను విధ్వంసం చేస్తూ, అరాచక పాలనను ఏడాదిలోనే చంద్రబాబు ప్రజలకు చవిచూపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎటువంటి దారుణాలకు పాల్పడవచ్చో కూడా చంద్రబాబు నిరూపించారు. చంద్రబాబు ఇచ్చిన హామీలపై ఆనాడే వైఎస్ జగన్ స్పందిస్తూ, వాటిని అమలు చేసే ఉద్దేశం చంద్రబాబుకు లేదని, ప్రజలను మోసం చేయడానికే ఇటువంటి హామీలు ఇస్తున్నారని చాలా స్పష్టంగా చెప్పారు.

ఇప్పుడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం చాలా కష్టమని చెబుతున్నారు. సంపద సృష్టిస్తానని, పేదల బతుకుల్లో వెలుగులు తీసుకువస్తానంటూ మాట్లాడిన చంద్రబాబు ఇప్పుడు పీ-4 అంటూ కొత్త డ్రామాలు మొదలు పెట్టారు. పేదరికాన్ని నిర్మూలించే బాధ్యత నుంచి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి మోసం బహుశా ఎక్కడా మనకు కనిపించదు. 1995లో సొంత మామనే వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. తరువాత 1999, 2014, 2024లోనూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. గతంలో హామీలను అమలు చేస్తానంటూ అబద్దాలు చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు బరితెగించి, హామీలను అమలు చేయడం కుదరదంటూ అడ్డంగా మాట్లాడుతున్నాడు.



**రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినం ర్యాలీలు**

చంద్రబాబు సీఎంగా తొలి ఏడాదిలోనే రూ.1.49 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆ సొమ్ము దేనికి వినియోగించారో తెలియదు. ఆనాడు మామాకు వెన్నుపోటు పొడిస్తే, ఈ రోజు నేరుగా తనను నమ్మి ఓటు వేసిన ప్రజలకే వెన్నుపోటు పొడిచారు. దీనిని ప్రశ్నిస్తూ వైయస్ఆర్‌సీపీ వెన్నుపోటుదినంను నిర్వహిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్ళి స్థానికంగా ఉన్న అధికారులకు మెమోరాండంలు సమర్పిస్తాయి. ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని దానిని తక్షణం విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు మోసపోయిన ప్రజలు కూడా పాల్గొని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రులు ధర్మాన కృష్ణదాస్, ఆదిమూలపు సురేష్, అంబటి రాంబాబు, సాకె శైలజానాథ్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, కుంభా రవి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నాయకులు అంకంరెడ్డి నాగ నారాయణమూర్తి, ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, కొమ్మూరి కనకారావు, చల్లా మధుసూధన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, పేరాడ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే మిస్ వరల్డ్ ఫైనల్

-మొదటిపేజీ తరువాయి

**ఎంపిక ప్రక్రియ జరిగేది ఇలా..**

ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు 108 దేశాలకు చెందిన సుందరీమణులు వచ్చారు. అందులో వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల నుంచి 40 మందిని క్వార్టర్ ఫైనల్‌కు ఎంపిక చేశారు. అందులో నాలుగు విభాగాల్లో నిర్వహించిన పోటీలకు సంబంధించి ఒక్కో విభాగం నుంచి నలుగురు చొప్పున 16 మంది విజేతల పేర్లను ప్రకటించారు. అమెరికా-కరేబియన్ విభాగం నుంచి ట్రినిడాడ్-టొబాగో, మార్టినిక్, ప్యూర్టోరికో, డొమినికన్ రిపబ్లిక్ దేశాలవారు.. ఆఫ్రికా విభాగం నుంచి జాంబియా, నమీబియా, ఉగాండా, కామెరూన్‌వారు.. యూరప్ నుంచి ఎస్తోనియా, వేల్స్, ఐర్లాండ్, మోంటెనెగ్రోవారు.. ఏషియా-ఓషియానా నుంచి భారత ప్రతినిధి నందినీ గుప్తాతోపాటు తుర్కియే, థాయ్‌లాండ్, ఇండోనేషియా భామలు ఉన్నారు. మొత్తంగా తుది పోటీల్లో ఒక్కో విభాగం నుంచి 10మంది చొప్పున 40 మంది ఉంటారు. ఇప్పటికే ప్రకటించిన 16మంది పోగా.. మిగతా 24మంది వివరాలను శనివారం పోటీల ప్రారంభం ముందు ప్రకటిస్తారు. ఫ్యాషన్ షో, ఇతర పోటీల ఆధారంగా ఈ 40మంది నుంచి.. 20 మందిని ఎంపిక చేస్తారు. అంటే ఒక్కో విభాగం నుంచి సంఖ్య 5కు తగ్గుతుంది. తర్వాత ఒక్కో విభా గం నుంచి ఇద్దరు చొప్పున 8మందిని తుది పోటీకి ఎంపిక చేస్తారు. జ్యూరీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఇచ్చే సమాధానాల ఆధారంగా.. ఒక్కో విభాగం నుంచి ఒకరు ఎంపికవుతారు. వీరిలో ఒకరు ప్రపంచ సుందరిగా, మిగతా ముగ్గురు రన్నర్‌పలుగా నిలుస్తారు. గత మిస్‌వరల్డ్ విజేత చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా ఈసారి విజేతకు వజ్రాల కిరీటం పెడతారు.

**నలుగురు న్యాయనిర్ణేతలు..**

తుది పోటీలకు నలుగురు న్యాయనిర్ణేతల పేర్లను నిర్వాహక సంస్థ శుక్రవారం ప్రకటించింది. వీరిలో నటుడు సోనూ సూద్, మేఘా ఇంజనీరింగ్ డైరెక్టర్ సుధారెడ్డి, మిస్ ఇంగ్లండ్-2014 విజేత కెరీనా టురెల్, మిస్ వరల్డ్ సంస్థ చైర్‌పర్సన్ జూలియా మోర్లీ ఉన్నారు. విజేత పేరును జూలియా మోర్లీ ప్రకటిస్తారు. తుదిపోటీలకు మిస్ వరల్డ్-2016 విజేత స్టిఫానీ డెల్వ్యాలీ, సచిన్ కుంభర్ వ్యాఖ్యాతలుగా వ్యవహరిస్తారు. బాలీవుడ్ నటులు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ తమ నృత్యంతో అలరించనున్నారు. తుది పోటీలు సాయంత్రం 5-30 గంటలకు ప్రారంభమై రాత్రి 9-30కు ముగుస్తాయి.




**భారత్ గెలిస్తే రికార్డు..**

ఈసారి పోటీల్లో భారత సుందరి నందిని గుప్తా గెలిస్తే.. ఎక్కువ సార్లు మిస్ వరల్డ్ గెలుచుకున్న దేశంగా భారత్ రికార్డు సాధిస్తుంది. 1951 నుంచి ప్రపంచ సుందరి పోటీలు జరుగుతుండగా.. భారత్, వెనెజువెలా 6సార్లు చొప్పున కిరీటం గెలుచుకున్నాయి. మన దేశం నుంచి తొలిసారి 1966లో రీటా ఫారియా ప్రపంచ సుందరి కిరీటం గెలిచారు. 1994లో ఐశ్వర్యారాయ్, 1997లో డయా నా హెడెన్, 1999లో యుక్తాముఖి, 2000లో ప్రియాం కా చోప్రా, 2017లో మానుషి చిల్లర్ విజేతలుగా నిలిచారు. ఈసారి గెలిస్తే ఏడోసారి కిరీటం భారత్ సొంతమవుతుంది. అయితే ఇప్పటివరకు జరిగిన పోటీలో నందినీ గుప్తా.. ఏషియా-ఓషియానా విభాగంలో తుర్కియే, థాయ్‌లాండ్, ఇండోనేషియా భామల నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్నారు. ఇక ఇప్పటివరకు యూకే 5 సార్లు, జమైకా 4, దక్షిణాఫ్రికా, యూఎసఏ, ఐస్‌లాండ్, స్వీడన్ 3సార్లు మిస్ వరల్డ్ గెలుచుకున్నాయి.

**అందరి చూపు.. హైదరాబాద్ వైపు..**

ఈనెల 10న గచ్చిబౌలిలో జరిగిన మిస్ వరల్డ్ ప్రారంభ వేడుకలు 120కిపైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారంకాగా.. శనివారం జరిగే తుది పోటీలు 150కిపైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. భారత్‌లో సోనిలివ్ చానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. ఠీఠీఠీ. ద్భీఛిజిరిఝజీటటరీచిటజూఛీ.ఛిచిఝ వెబ్‌సైట్ ద్వారా వీక్షించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 కోట్ల మంది మిస్ వరల్డ్ ప్రత్యక్ష ప్రసారాలు వీక్షిస్తారని అంచనా. తుది పోటీల కోసం హైటెక్స్‌లో 4వేల మందికి సరిప డా ఏర్పాట్లుచేశారు. సీఎం, మంత్రులు కుటుంబ సభ్యులతో హాజరుకానున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో పాటు పారిశ్రామికవేత్తలు, సినీ ప్రముఖులకు ప్రత్యేక ఆహ్వానాలు వెళ్లాయి.

**మిస్ వరల్డ్ బ్రాండ్ అంబాసిడర్‌గా సుధారెడ్డి**

మేఘా ఇంజనీరింగ్ సంస్థ డైరెక్టర్ సుధారెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. ఆమె మిస్ వరల్డ్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. ఈ విషయాన్ని సంస్థ చైర్ పర్సన్ జూలియా మోర్లీ శుక్రవారం ప్రకటించారు. మిస్‌వరల్డ్ పోటీల్లో పాల్గొంటున్న 108మంది అందాల భామలకు సుధారెడ్డి తన నివాసంలో 'బ్యూటీ విత్ ఏ పర్పస్ గాలా'విందు ఇచ్చారు. బాలికలకు సమాన అవకాశాలు కల్పించడం, మహిళా సాధికారత కోసం సుధారెడ్డి తన పేరిట ఓ ఫౌండేషన్ స్థాపించి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇలా సామాజిక సేవలో నిమగ్నమైన సుధారెడ్డిని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకోవడం సంతోషంగా ఉందని జూలియా మోర్లీ ప్రకటించారు. ఈనియామకం తన సేవాబాధ్యతను పెంచిందని సుధారెడ్డి అన్నారు.

## రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు..



**విజయవాడ:** ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరకుల పంపిణీ చేపడుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలో కలెక్టర్లు, పౌరసరఫరాలశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాల పంపిణీకి సిద్ధం కావాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలని కోరారు. గతంలో కార్డుదారుల కుటుంబాలకు కుటుంబ పెద్దలా ఉన్న రేషన్ డీలర్లు అదే విధంగా ఇప్పుడు కూడా మనసుపెట్టి పనిచేసి లబ్ధిదారులకు గౌరవంగా సేవలందించాలన్నారు. రేషన్ దుకాణాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన తూకంతో సరకులు పంపిణీ చేయటం, ధరలు, స్టాక్ బోర్డ్, పోస్టర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరకుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఒకటో తేదీ నుంచి 5వ తేదీలోపే దివ్యాంగులు, వృద్ధులకు రేషన్ సరకులు పంపిణీ చేసేందుకు చొరవ చూపాలని మంత్రి సూచించారు. వాట్సప్ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం వల్ల కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ ఎప్పుడైనా సాంకేతిక సమస్యలు ఎదురైనాసరే కార్డుదారులకు ఇబ్బందిలేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ-పోస్, వేయింగ్ మిషన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేశామన్నారు.

## తిరుమలకు మరింత మెరుగైన భద్రత

-మొదటిపేజీ తరువాయి

తిరుమలలో సైబర్ సెక్యూరిటీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు. సమావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ సుధాకరరెడ్డి, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ మహేశ్ చంద్ర లడ్డా, డీఐజీ శేముషి, ఐఎసడబ్ల్యూ ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, డీఎఫవో వివేక్ ఆనంద్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. సమావేశానికి ముందు డీజీపీ శ్రీవారిని దర్శించుకున్నారు.

**యాంటీ డ్రోన్ టెక్నాలజీ డెమో**

తిరుమల క్షేత్రంలో యాంటీ డ్రోన్ టెక్నాలజీని ఏర్పాటు చేయాలనే నిర్ణయంలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన ఓ సంస్థ శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, పోలీసులు, విజిలెన్స్ అధికారులకు డెమో ఇచ్చింది. యాంటీ డ్రోన్ టెక్నాలజీ ద్వారా... అనుమానిత డ్రోన్లను ఎలా గుర్తించి, వాటి డైరెక్షన్స్‌ను ఎలా మళ్లించవచ్చో ఆ సంస్థ ప్రతినిధులు వివరించారు.

## ఆలయ భూముల హస్తగతానికి కూటమి సర్కార్ కుట్ర: మల్లాది విష్ణు



**తాడేపల్లి:** రాష్ట్రంలో దేవాదాయశాఖ భూములను తమ బినామీల పరం చేసేందుకు కూటమి సర్కార్ కుట్ర చేస్తోందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ లీజుల ముసుగులో తమకు కావాల్సిన వారికి కారుచౌకగా దేవాలయ భూములను అడ్డతోవలో ధారాదత్తం చేసేందుకే ప్రభుత్వం ఆగమేఘాల మీద జీవో 139ని జారీ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ భూముల లీజులకు సంబంధించి న్యాయస్థానాలు నిర్ధేశించిన మార్గదర్శకాలను కూడా ఉల్లంఘిస్తూ కూటమి సర్కార్ తీసుకున్న నిర్ణయాలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే.. కూటమి ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకుని తనకు నచ్చిన వారికి కారు చౌకగా దేవుడి భూములు కట్టబెట్టేందుకు సిద్ధమైంది. దాతలు స్వామివారి నైవేద్యం కోసం ఆలయాలకు విరాళంగా ఇచ్చిన భూములను క్యాబినెట్ ఆమోదం లేకుండా, వేలం నిర్వహించకుండా కావాల్సిన వారికి నేరుగా పందేరం చేసేందుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. సేవా సంస్థల ముసుగులో నచ్చిన వారికి, తోచిన ధరకు ఏకంగా 33 ఏళ్ల పాటు లీజుకు అప్పగించేందుకు ఈ నెల 2న ప్రభుత్వం జీవో నంబర్ 139 విడుదల చేసింది. అంతేకాకుండా ప్రస్తుత లీజు దారులకు మరో 33 ఏళ్లు లీజు పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయం న్యాయస్థానాల ఆదేశాలను లెక్కచేయకపోవడమే. దేవాదాయ శాఖ భూములను లీజుకు ఇవ్వాలంటే టెండర్ విధానం ద్వారా బహిరంగ వేలం నిర్వహించి ఎవరు ఎక్కువకు కోట్ చేస్తే వారికివ్వాలి. వ్యవసాయేతర భూములను 33 ఏళ్లకు మించి లీజుకు ఇవ్వకూడదని కోర్టులు గతంలోనే స్పష్టంగా చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దేవాదాయ శాఖ భూములను తన వారికి అప్పనంగా కట్టబెట్టేందుకు న్యాయస్థానాల ఆదేశాలను సైతం ఉల్లంఘిస్తున్నారు.

**ధార్మిక సంఘాలను సంప్రదించలేదు**

రాష్ట్రంలో దేవాలయాలకు మొత్తం 4.67 లక్షల ఎకరాల భూములుంటే అందులో 87 వేల ఎకరాలు ఇప్పటికే కబ్జా కోరల్లో చిక్కుకుని ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో ఖరీదైన 4,244 ఎకరాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. రూ. 5 లక్షల విలువ దాటిన పనులను నామినేషన్ పద్దతిన ఇవ్వకుండా గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటే కూటమి ప్రభుత్వం దానికి తూట్లు పొడుస్తోంది. దేవుడి భూములు లీజుకు ఇవ్వాలంటే వేలం పాట నిర్వహించాల్సి ఉంటుంది. కానీ వేలం లేకుండా రూ. వేల కోట్ల విలువైన భూములను అప్పగించడానికి చట్ట సవరణ చేయడం దుర్మార్గం. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా ఆలయాలకు తీవ్ర నష్టం జరుగుతుంది. హిందూ సమాజం, ధార్మిక సంఘాలను కనీసం సంప్రదించాలన్న స్పృహ కూడా ఈ ప్రభుత్వానికి లేకుండా చట్టసవరణ చేసేందుకు జీవో ఇస్తూ ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. ఈ కుట్రను వైయస్సార్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. మఠాలు, సత్రాల పేరిట ఉన్న విలువైన భూములను సేవా సంస్థల ముసుగులో ఎలాంటి వేలం లేకుండా ఇచ్చేందుకు జారీ చేసిన జీవో 139ని తక్షణం రద్దు చేయాలి. హిందూ సమాజానికి బ్రాండ్ అంబాసిడర్లంటే దేవాలయాల ఆస్తులను దోచుకోవడమేనా? ఒకవైపు ఆలయాల్లో వరుస అపచారాలు జరుగుతుంటే పట్టించుకోకపోగా మరో వైపు ఆలయాల ఆస్తులనే కాజేసే కుట్రలు చేస్తున్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/15905



# చౌక చర్ల్యలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్



**విడవలూరు స్వర్ణసాగరం మే 30**

ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యం లో విడవలూరు మండలం లో నీ చౌకచర్ల గ్రామం నందు శుక్రవారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు ఖరీఫ్ సీజన్ కు అనువైన పంట యొక్క సూచనలను శాస్త్రవేత్తలు అలాగే వ్యవసాయ అధికారులు రైతులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ లోకేష్ బాబు,విస్తరణ విభాగ శాస్త్రవేత్త రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి సేవలను రైతులకు విస్తృతంగా వివరించడం జరిగింది.అలాగే యువతను వ్యవసాయం వైపు ఆకర్షించడానికి ఆర్య ప్రాజెక్ట్ ఎంతగానో దోహదపడింది అని తెలిపారు. యువతకు స్వయం ఉపాధి కల్పించడం లో ఆర్య ప్రాజెక్ట్ చాలా ఉపయోగపడింది అని తెలిపారు.అలాగే రైతులకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అనేక పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగేశ్వర రావు భూమిని ఎలా మనం సమృద్ధిగా కాపాడుకోవాలి అలాగే భూసార పరీక్ష ఆధారంగా ఎరువులను వాడుకోవాలి మరియు ఖర్చు తగ్గించుకోవాలని చెప్పి సూచించారు. అలాగే వ్యవసాయ పరిశోధన స్థానం నుండి డాక్టర్ శ్రీలక్ష్మి విడవలూరు మండలం లో నీ చౌకచర్ల గ్రామం నందు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం.

ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యం లో విడవలూరు మండలం లో నీ చౌకచర్ల గ్రామం నందు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు ఖరీఫ్ సీజన్ కు అనువైన పంట యొక్క సూచనలను శాస్త్రవేత్తలు అలాగే వ్యవసాయ అధికారులు రైతులకు సూచిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ లోకేష్ బాబు,విస్తరణ విభాగ శాస్త్రవేత్త రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి సేవలను రైతులకు విస్తృతంగా వివరించడం జరిగింది.అలాగే యువతను వ్యవసాయం వైపు ఆకర్షించడానికి ఆర్య ప్రాజెక్ట్ ఎంతగానో దోహదపడింది అని తెలిపారు. యువతకు స్వయం ఉపాధి కల్పించడం లో ఆర్య ప్రాజెక్ట్ చాలా ఉపయోగపడింది అని తెలిపారు.అలాగే రైతులకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అనేక పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన నాగేశ్వర రావు గారు భూమిని ఎలా మనం సమృద్ధిగా కాపాడుకోవాలి అలాగే భూసార పరీక్ష ఆధారంగా ఎరువులను వాడుకోవాలి మరియు ఖర్చు తగ్గించుకోవాలని చెప్పి సూచించారు. అలాగే వ్యవసాయ పరిశోధన స్థానం నుండి డాక్టర్ శ్రీలక్ష్మి గారు వరిలో రకాలు మరియు వాటి ఎంపిక గురించి క్లుప్తంగా వివరించారు. వ్యవసాయ అధికారులు శైలజ కుమారి గారు మరియు వెంకట కృష్ణయ్య గారు మాట్లాడుతూ రైతులు ఎరువులను శాస్త్రవేత్తల సూచనల మేరకు వాడుకోవాల్సిందిగా సూచించారు. అలాగే పోషకలోపలకు నివారణ కొరకు తగిన సూచనలను అందించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. రైతులకు ఖరీఫ్ సీజన్ లో వరి పంటలో రకాల ఎంపిక ,కలుపు యాజమాన్యం ,ఎరువుల యాజమాన్యం ,చీడపెడ నివారణ గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో VAA lu మరియు ప్రగతిశీల రైతులు అశోక్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు. వరిలో రకాలు మరియు వాటి ఎంపిక గురించి క్లుప్తంగా వివరించారు. వ్యవసాయ అధికారులు శైలజ కుమారి మరియు వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ రైతులు ఎరువులను శాస్త్రవేత్తల సూచనల మేరకు వాడుకోవాల్సిందిగా సూచించారు. అలాగే పోషకలోపలకు నివారణ కొరకు తగిన సూచనలను అందించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. రైతులకు ఖరీఫ్ సీజన్ లో వరి పంటలో రకాల ఎంపిక ,కలుపు యాజమాన్యం ,ఎరువుల యాజమాన్యం ,చీడపెడ నివారణ గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వి ఏ ఏ లు మరియు ప్రగతిశీల రైతులు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్ర కుండలను అపహరించిన దుండగులు

## వాటి స్థానంలో కొత్త కుండలను ఏర్పాటు చేసిన జనసేన

**ముత్తుకూరు స్వర్ణసాగరం మే 30**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో ముత్తుకూరు సెంటర్ నందు సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రాన్ని ఒక నెల రోజుల నుంచి కొనసాగిస్తున్నారు. గురువారం రాత్రి

చలివేంద్రంలో ఉన్నటువంటి మంచినీటి కుండలు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించడం జరిగింది.ఇది చాలా బాధాకరమైన విషయం ఎందుకంటే మా సొంత నిధులతో ఈ వేసవిలో దాహానికి అల్లాడిపోయే కార్మికులకి శ్రామికులకి ప్రజలకి గుక్కెడు చల్లటి నీళ్లు ఇచ్చి దాహార్తిని తీర్చాలనే ఆలోచనతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తే చివరికి చలివేంద్రంలో ఉండే కుండలను కూడా అపహరించారు అంటే నిజంగా ఇది మంచి పని మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు వీలైతే సహాయం చేయండి మీ చేతకాకపోతే ఎవరైనా చేస్తుంటే దానిని భంగపరిచే పని చేయవద్దని మీ పాదాలకు మొక్కుతామన్నారు శుక్రవారం స్పందించిన నేతలు మళ్లీ యధావిధిగా మంచినీటి చలివేంద్రాన్ని కొనసాగించే విధంగా కొత్త కుండలను తీసుకువచ్చి మంచినీళ్లతో నింపి పెట్టడం జరిగింది.దయచేసి మళ్లీ కుండలు ఎత్తుకుపోయే దానికి ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు ఇది మా కష్టార్జితంతో చేస్తున్నటువంటి సేవా కార్యక్రమం కొన్ని వందల మందికి సామాన్యులకి దాహార్తిని తీర్చే చలివేంద్రం ఈ విషయం గుర్తుపెట్టుకోమన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాచలం మండలం నాయకులు పినిశెట్టి మహేష్ సందూరి శ్రీహరి ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, బోలా అశోక్, చిన్న, గిరీష్, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.



# కత్తితోదాడికి పాల్పడిన వ్యక్తిని వెంటనే అదుపులోకి తీసుకోవాలి



**కనిగిరి స్వర్ణ సాగరం మే 30**

ఈనెల 28 వ తేదీ సాయంత్రం కత్తి దాడికి గురై కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న మున్సిపాలిటీ పరిధిలోని కాశిరెడ్డి కాలనీకి చెందిన షేక్ మౌలాలిని శుక్రవారం సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పి సి కేశవరావు,నాయకులు ఎస్.కె బషీరాలు కలిసి పరామర్శించారు.కాశిరెడ్డి కాలనీ నుంచి కనిగిరి మోటర్ బైక్ పై వెళ్తున్న సమయంలో అభిలాష అనే వ్యక్తి మౌలాలి పై కత్తితో గాయపరచడం జరిగిందని ఘటన జరిగి మూడు రోజులు అవుతున్న ఇంతవరకు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. మౌలాలి పై కత్తితో దాడికి పాల్పడిన నిందితుడు అభిలాష్ పై హత్యా నేరం కేసు నమోదు చేసి వెంటనే అదుపులోకి తీసుకొని తగిన శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని పోలీసు శాఖను కోరారు.దాడి చేసిన వారు దర్జాగా రోడ్డుపై తిరుగుతూ ఉంటే ప్రజల ప్రాణాలకు రక్షణ ఎక్కడ అని ప్రశ్నించారు. నిందితుడుని వెంటనే అదుపులోకి తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

# "రీవాల్యుషన్లో పెరిగిన మార్కులు"

## ద్వితీయ స్థానం సాధించిన' మేఘన'

**ఇందుకూరుపేట స్వర్ణసాగరం మే 30**



మండలంలోని పల్లిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన చింతపంటి మేఘనఅనే విద్యార్థినికి 10 తరగతి ఫలితాలలో మొదటిగా 559 మార్కులు తో ఉత్తీర్ణత సాధించింది, గతంలో సోషల్ సబ్జెక్టులో 78 మార్కులు రాగ రీవాల్యుయేషన్లు 17 పెరిగి మొత్తం 95 మార్కులు సోషల్ సబ్జెక్టులో రాగ మొత్తం 576 మార్కులతో స్కూల్ ద్వితీయ స్థానం సాధించింది, ఆ బాలిక ట్రిపుల్ ఐటీకి దరఖాస్తు చేయగా, గతంలో మార్కులకు తనకు సీటు రాదని అదేవిధంగా ఇప్పుడు రివాల్యుయేషన్ అనంతరం తనకు ట్రిపుల్ ఐటీకి సీటు వచ్చే అవకాశం ఉందని, ఆమె తల్లిదండ్రులు స్కూల్ ఉపాధ్యాయులు తెలిపారు, ఈ నెల 20లోపు ట్రిపుల్ ఐటీకి దరఖాస్తు చేసు కోవాలని, ఈ పరిణామాల కారణంగా ఆ గడువు దాటిపోయిందని విద్యార్థిని తల్లిదం డ్రులు వాపోతున్నారు. ఇప్పుడు వచ్చిన మార్కులకు సీటు వచ్చే అవకాశం ఉందని, దరఖాస్తు చేసుకునేందుకు చింతపంంటి మేఘనకి ప్రత్యేక అవకాశం కల్పించాలని ఉపాధ్యాయులూ విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థిని తండ్రి కూలిపనులు చేస్తూ కుమార్తెను చదివిస్తున్నారు.

# శ్రీ చాముండేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవ సేవా కమిటీ ఏర్పాటు

## దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రకటన

**ఇందుకూరుపేట స్వర్ణసాగరం మే 30**

నెల్లూరు జిల్లాలో కోవూరు నియోజకవర్గంలో ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలోని శక్తి మాత శ్రీ చాముండేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాలనుపురస్కరించుకొనిజూన్ 2 నుంచి 13వరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ 18 మంది సభ్యులతోసేవా కమిటీ ప్రతినిధులను ఏర్పాటు చేశారు. వీరు బ్రహ్మోత్సవాల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించనున్నారు దేవాదాయ శాఖ నియమించిన వారిలోగుండాల కృష్ణారెడ్డి బొద్దుకూరు సుధీర్ మారు బోయిన జనార్దన్ గౌడ్, పుటికం భాస్కర్ రెడ్డి, బంది కట్టు సుధాకర్ రెడ్డి , మారు బోయిన రాంబాబు పుల్లా రాకేష్, గుండాల మాధవరెడ్డి, మేనాటి వినయ్, పొన్నవాడ సుబ్రహ్మణ్యం, మెట్టా రమేష్ రెడ్డి, కేతీ రెడ్డి అవినాష్ రెడ్డిజోరోపల్లి దివ్య, గుడి మురళి, కనిబోయినవెంకటేశ్వర్లుసింగోటి ప్రవీణమ్మకన్నా వెంకటరమణయ్య దండిగుంట వంశీ లు ఉన్నారు

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమానాలు పాటించాలి

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం మే 30**



డ్రైనేజ్ కాలువల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారా ఎక్కువకాలం నిలబడి ప్రజలకు ప్రయోజనకరం చేకూరుస్తాయని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.శుక్రవారం కనిగిరి పట్టణంలోని ఎనిమిదవ వార్డులో డ్రైనేజ్ కాలువల నిర్మాణపు పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో కనిగిరి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అప్పగించిన అభివృద్ధి పనులైన డ్రైనేజ్ కాలువలు పనులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు.డ్రైనేజ్ కాలువల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే వర్షాలు వచ్చి డ్రైనేజ్ కాలువల్లో నీరు నిండిపోయి రోడ్లపై మురికి నీరు పారడం వల్ల సీజనల్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నదని ఆయన తెలియజేశారు.డ్రైనేజ్ కాలువలు నాసిరకంగా ఉంటే ప్రజలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకోబడతాయని కాంట్రాక్టర్ సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని ఆయన కాంట్రాక్టర్ కు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫ్ ఉద్దీన్ కాంట్రాక్టర్ స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ సునీల్ కుమార్.



**స్వర్ణసాగరం తవణంపల్లె మే-30**

తవణంపల్లి మండలం కారకంపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పురుషోత్తం కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్ల సంతోషంగా పిల్లాపాపలతో జీవించాలని ఆశీర్వదించిన పూతలపట్టు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ప్రస్తుత ఇంచార్జ్ డాక్టర్.సునీల్ కుమార్. పై కార్యక్రమంలో ఐరాల మండల నాయకులు చిన్నారెడ్డి శాంతి సాగర్ రెడ్డి, నియోజకవర్గ డాక్టర్ల విభాగ అధ్యక్షులు మణిరాజ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు పండు ఈగ బుట్టలు సబ్సిడీపై సరఫరా





**స్వర్ణసాగరం తవణంపల్లి మే-30**

బంగారుపాళ్యం తవణంపల్లి మరియు ఐరాల మండలంలోని మామిడి రైతులకు పండు ఈగ బుట్టలు రాయితీపై సరఫరా చేస్తున్నట్టు ఉద్యాన శాఖ అధికారి సాగరిక తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ ఇప్పటికే పండు పై ఈగ రైతుల పొలాల్లో గమనించడం జరిగిందని పండు ఈగ వల్ల వాటిల్లే నష్టాన్ని నివారించడానికి 1 బుట్ట మరియు 3 లూర్లు రూ 11 రూపాయలకు రైతులకు అందిస్తున్నారని. ఒక ఎకరాకు 8 బుట్టలు రెండున్నర ఎకరాకి 20 బుట్టలు ప్రతి రైతుకు 40 బుట్టలు వరకు అందిస్తున్నారు. కావలసిన రైతులు పొలం పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని బంగారుపాళ్యం మండలం తహసిల్దార్ కార్యాలయం ప్రక్కన ఉన్న రైతు సేవా కేంద్రమునకు తీసుకు రాగలరని సోమవారం నుండి రైతులకు పండు ఈగ బుట్టలు అందుబాటులో ఉంటాయని ఉద్యాన అధికారి సాగరిక తెలిపారు.

# విజయవాడలోతోటపల్లి గూడూరు సిఐటియు వంటల రుచులు



## జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 30**

విజయవాడలో 29, 30 రెండు రోజులపాటు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో వంటల పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో సిఐటియు ఆధ్వర్యంలో తోటపల్లి గూడూరు మండలం మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొని తమ ప్రతిభను చాటి ప్రశంసలు చూరగొన్నారు. తోటపల్లి గూడూరు మండల వంటల రుచులను అందించి తమ ప్రతిభను చాటుకున్న వారిలో మధ్యాహ్నం భోజన యూనియన్ అధ్యక్షురాలు తమ్మి రెడ్డి రేవతి, శీనమ్మ, మమత తదితరులున్నారు

# సిల్వర్ అవార్డు అందుకున్న గ్రామ సర్పంచ్



**కనిగిరి స్వర్ణ సాగరం మే 30**

ప్రకాశం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో టీబీ ముక్త భారత్ అభియాన్ అవార్డు కార్యక్రమం నిర్వహించ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ చేతులు మీదుగా సీఎస్ పురం మండలం అరివేముల గ్రామ సర్పంచ్ సన్నపురెడ్డి రాధా రుక్మిణిమ్మ సిల్వర్ అవార్డు అందుకున్నారు.అవార్డు అందుకున్న గ్రామ సర్పంచ్ ను పలువురు అభినందించారు.

# లాంగ్ లీవ్ లాంగ్ లీవ్ "సిఐటియు" లాంగ్ లీవ్



## "కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి"

## " ఐక్య పోరాటాలు వర్ధిల్లాలి"

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 30**

మండల సిఐటియు కార్యదర్శి మారుబోయిన రాజా సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మికులను ఉద్దేశించి రాజా మాట్లాడుతూ.....విశాల భారత కార్మిక వర్గాన్ని ఐక్యం చేసే లక్ష్యంతో.. ఐక్యత – పోరాటం నినాదంతో 1970 మే 30వ తేదీన సిఐటియు (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) ఆవిర్భవించింది. నాటి నుండి నేటి వరకు అన్ని రంగాలకు సిఐటియు విస్తరించింది. కార్మికుల హక్కుల కోసం పోరాడుతూనే ప్రజా సమస్యలు, రైతాంగ సమస్యలు, సామాజిక పోరాటాలకు మద్దతు ఇస్తూ ముందుకు సాగుతున్నది సిఐటియు. తోటపల్లి గూడూరు మండలంలో వాటర్ బేస్ రొయ్యల ఫ్యాక్టరీలో అమ్మోని గ్యాస్ లీక్ అయిన సందర్భంగా యాజమాన్యాన్ని ప్రశ్నించింది, కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకోబోమని వారికి అండగా ఉంటామని చెప్పంది సిఐటియూ అని గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, అంతేకాకుండా అంగన్వాడి వర్కర్స్ న్యాయమైన డిమాండ్స్ సాధన కొరకు సుదీర్ఘ 42 రోజుల పోరాటంలో,ఆశా వర్కర్స్ జీతాలు పెంపు పోరాటాలలో, మధ్యాహ్న భోజన కార్మికుల మెనూ ఛార్జీలు పెంచాలని నినాదంతో, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి దారి మళ్ళిన నిధి ని వారికే కేటాయించాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఇలా అనేక పోరాటాలలో సిఐటియు మండలంలో ముందున్నదని,రానున్న కాలంలో కార్మిక చట్టాలను, హక్కులను కాపాడుకునేందుకు కార్మిక వర్గం ఐక్యమై పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులును చేర్పించాలి.



**కనిగిరి స్వర్ణ సాగరం మే 30**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి చదివించాలని సర్పంచ్ వెంకటయ్య తెలిపారు.కనిగిరి మండలం ఏరువారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం గారి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదవాలి అనే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గత నెలలో వెలువడిన టెన్త్ క్లాస్ ఫలితాలలో ఉత్తీర్ణత శాతం గురించి వివరించారు. పాఠశాలలో 100% రిజల్ట్స్ సాధించడం జరిగినది.అలాగే మండల స్థాయిలో ఫస్ట్ సెకండ్ ర్యాంకులు కూడా సాధించారు 586 మార్కులు మరియు 584 మార్కులతో ముందంజలో ఉన్నారు.అలాగే పాఠశాలల్లోని సౌకర్యాలను గురించి కూడా వివరించారు తప్పనిసరిగా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి మన పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన బోధించబడుతుంది అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మరియు సర్పంచ్ దమ్ము వెంకటయ్య స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న పూర్వపు ఈవో వెంకటేశు



**కాణిపాకం ,మే 30 స్వర్ణ సాగరం**

స్వామివారిని దర్శించుకున్న పూర్వపు ఈవో వెంకటేశు . కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న పూర్వపు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ .వెంకటేశు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం అందుకొని స్వామివారి తీర్థప్రసాదాలు చిత్రపటం అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

# కాజూరు బాలాజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సుచిత్ర కన్నయ్య నాయుడు



**ఐరాల, మే 30 స్వర్ణ సాగరం**

కాజూరు బాలాజీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సుచిత్ర కన్నయ్య నాయుడు. ఐరాల శుక్రవారం చిత్తూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాజూరు బాలాజీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఫ్లవర్ బొకే అందజేసిన ఐరాల మండలం జడ్పిటిసి వి .సుచిత్ర కన్నయ్య నాయుడు.

# కాణిపాక స్వామివారి దర్శించుకున్న మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రాజేంద్ర కుమార్ వాణి

**కాణిపాకం మే 30 స్వర్ణ సాగరం**



కానిపాక స్వామివారినీ దర్శించుకున్న మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేంద్ర కుమార్ వాణి,కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజేంద్ర కుమార్ వాణి , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, కాణిపాకం ఎస్.ఐ ధరణిధర ,చిత్తూరు కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో ముగిసిన ఉచిత వేసవి శిబిరం





## - విజ్ఞానంతో పాటు వినోదం, ఆహ్లాదాన్ని పొందామన్న విద్యార్థులు

**శ్రీసిటీ,స్వర్ణ సాగరం మే 30, 2025:**

శ్రీసిటీ వేసవి శిబిరం (సమ్మర్ క్యాంపు) తమకు విజ్ఞానం, వివిధ అంశాలలో నైపుణ్య శిక్షణతో పాటు వినోదం, ఆహ్లాదాన్ని పంచిందంటూ విద్యార్థులు పేర్కొన్నారు. గత నెల 9న శ్రీసిటీ నైపుణ్య శిక్షణా కేంద్రంలో ప్రారంభమైన వేసవి శిబిరం శుక్రవారంతో ముగిసింది. స్థానిక ఈఎంసి సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం ముగింపు కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి శిబిరం పట్ల విద్యార్థులు తమ అభిప్రాయాలను, మధురానుభూతులను పంచుకున్నారు. తమ ప్రాంతంలో గతంలో ఇలాంటివి అందుబాటులో లేవని, ఉచిత భోజన, వాహన వసతితో పాటు చక్కని శిబిరం ఏర్పాటు చేసిన శ్రీసిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఏప్రిల్ 9 నుంచి మే 30 వరకు 40 రోజుల పాటు జరిగిన వేసవి శిబిరంలో 9, 10, 11వ తరగతుల పరీక్షలు పూర్తయిన విద్యార్థులు 175 మంది హాజరు కాగా, 50 మంది చివరివరకు పాల్గొన్నారు. శిక్షణలో స్పోకెన్ ఇంగ్లీష్, గణిత సూత్రాలు, బేసిక్ కంప్యూటర్ కోర్సు, వ్రాత నైపుణ్యాలు, పోటీ పరీక్షల మెళకువలు, జనరల్ నాలెడ్జి, ప్రపంచ వార్తలు తదితర అంశాలను బోధించారు. యోగా, కరాటే, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, మరికొన్ని క్రీడలలో తర్ఫీదు ఇచ్చారు. క్విజ్ పోటీలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు నిర్వహించారు. ఫైర్ సేఫ్టీ, ప్రాథమిక ఆరోగ్య చికిత్సల పట్ల ప్రత్యక్ష అభ్యసన ద్వారా అవగాహన కల్పించారు. తిరుపతిలోని జంతు సంరక్షణ కేంద్రం, సైన్స్ సెంటర్ క్షేత్ర పర్యటనలు మరియు శ్రీసిటీలోని పెప్సీ, వైటల్ పేపర్స్ పరిశ్రమలు, నర్సరీ సందర్శనలకు తీసుకెళ్లారు. స్థానిక శంకరనేత్రాలయ, కేర్ డెంటల్ వారిచే నేత్ర, పంటి వైద్య శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు పరీక్షలు చేశారు.

శ్రీసిటీ డైరెక్టర్ (CSR) నిరీషా సన్నారెడ్డి వివిధ కోర్సులతో ఈ కార్యక్రమాన్ని రూపొందించి మార్గనిర్దేశం చేశారు. వేసవి సెలవులను వృథా చేయకుండా గ్రామీణ విద్యార్థులకు విజ్ఞానం, నైపుణ్య శిక్షణ అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన వేసవి శిబిరం విజయవంతం కావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మరిన్ని వినూత్న కోర్సులతో ఇకపై ప్రతిఏడాది వేసవి శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం శ్రీసిటీ పరిసర ప్రాంతాల విద్యాభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. పరిశ్రమల భాగస్వామ్యంతో శ్రీసిటీ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే పరిసర ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావసతులు మెరుగు పరిచామన్న ఆమె, దీనిని నిరంతరంగా కొనసాగిస్తామని చెప్పారు. అధ్యాపక బృందం రంజిత (క్రాఫ్ట్), దుష్యంత్ (పోటీ పరీక్షలు), ఉమా మరియు నేహా (వ్యక్తిత్వ అభివృద్ధి), సాయి లక్ష్మి (ఇంగ్లీష్), సౌమ్య (కంప్యూటర్లు), కోదండం (యోగా మరియు కరాటే), క్రీడా సెషన్లకు మ్యాజిక్ బస్ ఫౌండేషన్ నిపుణులు వేసవి శిబిరం శిక్షకులుగా వ్యవహరించారు. ముగింపు వేడుకలలో విద్యార్థులు ఆటపాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్, శ్రీరామచంద్ర మెడికల్ సెంటర్ డాక్టర్ సులోచన, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# వైభవంగా ముంగమూరమ్మ జాతర వేడుకలు



## ముంగమూరి పరమేశ్వరి దేవి ప్రత్యేక పూజలు

## ఆలయ కమిటీ సభ్యులు తాడిపత్తి శోభన్

**స్వర్ణ సాగరం ఓజిలి మే 30:**



మండల పరిధిలోని ఆర్మేనిపాడు గ్రామంలో గ్రామ దేవత శ్రీ ముంగమూరి పరమేశ్వరి దేవి పదవ వార్షికోత్సవ వేడుకలను గ్రామస్థుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు తాడిపత్రి శోభన్ శుక్రవారం వేడుకగా నిర్వహించారు. గ్రామస్తులంతా కలసి మేళ తాళాలు నడుమ ఆలయం కు చేరుకున్నారు. ఆలయ పండితులు అమ్మవారికి గణపతి పూజ పుణ్యా హవాచనము నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు ఇళ్ల నుంచి తీసుకువచ్చిన పుష్పాలు, నీటితో అమ్మవారికి నవ శక్తి కలశ స్థాపన కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. గ్రామంలోని మహిళల చేత సామూహిక సహస్ర నామ కుంకుమార్చన కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. అమ్మవారికి హారతులు పట్టి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

# భార్య హత్య కేసులో భర్తను అరెస్టు చేసిన పోలీసులు



**నాయుడుపేట, స్వర్ణ సాగరం మే 30**

ఇటీవల నాయుడుపేట మండలం వేముగుంటపాలెం పంచాయితీ మదఫలం కాల్వగట్టు గ్రామంలో భర్త మానికల శ్రీనివాసులు తన భార్య కృష్ణవేణి ని చంపి పరారయినాడు.శుక్రవారం నాయుడుపేట సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ బాబీ గారు హత్యకు సంబంధించిన వివరాలను తెలియపరిచారు. ఈ నెల 17 వ తేదీన మాణికల శ్రీనివాసులు మందు తాగి భార్యతో గొడవపడి రాయితో ఆమెను కొట్టడంతో ఆమె మరణించింది.తన భార్య మరణించిన విషయం తెలుసుకున్న తర్వాత హంతకుడు పరారీలో ఉండగా నాయుడుపేట ఎస్ ఐ ఆదిలక్ష్మి తన పోలీసు సిబ్బందితో ఎంతో చాకచక్యంగా వ్యవహరించి హంతకుడు మానికల శ్రీనివాసులు ను నాయుడుపేట సమీపంలో ఉన్న మల్లాం కూడలి వద్ద అరెస్టు చేసినారు.విషయం తెలుసుకున్న సీఐ గారు నిందితుడిని పట్టుకోవడానికి ఎస్ ఐ గారికి సహకరించిన కానిస్టేబుళ్లు దయాకర్,పోలయ్య,హెూంగార్డు వెంకటేశ్వర్లు ను మరియు ఎస్ ఐ ఆదిలక్ష్మి గారిని అభినందించారు.

# లారీ బోల్తా డ్రైవర్ కి గాయాలు

**పెళ్ళకూరు స్వర్ణసాగరం మే30.**




నాయుడుపేట పూతలపట్టు జాతీయ రహదారి మార్గంలో చిల్లకూరు గ్రామం వద్ద శుక్రవారం తెల్లవారుజామున యూరియా లోడ్ తో వెళుతున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. స్థానికుల సమాచారం మేరకు వివరాలు. తమిళనాడులోని రాణి పేట నుండి ఏలూరుకు యూరియా లోడుతో వెళుతున్న లారీ మార్గమధ్యంలో చిల్లకూరు గ్రామం వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న108 సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. గాయపడిన డ్రైవర్ ని చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జీర్ణోదరణ అష్ట బంధన మహా సంప్రోక్షణ మహా కుంభాభిషేకం










కాణిపాకం, మే 30 స్వర్ణ సాగరం

జీర్ణోదరణ అష్ట బంధన మహా సంప్రోక్షణ మహా కుంభాభిషేకం.కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానం నందు గల శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయము పునర్నిర్మాణం పూర్తయిన సందర్భంగా శుక్రవారం శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం జీర్ణోద్దారణ,అష్టబంధన, మహా సంప్రోక్షణ,మహా కుంభాభిషేకం, లో భాగంగా చివరి రోజు పూజలు మహా పూర్ణాహుతి, మహా సంప్రోక్షణ మహా కుంభాభిషేకము కళాకర్షణము, న్యాసములు, ప్రథమ దర్శనము, ప్రథమ కాలార్చన, తదితర పూజ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ , దేవస్థానం ఈ.ఓ పెంచల కిషోర్ , దాత అనిల్ కుమార్ యు ఎస్ ఏ కుటుంబ సభ్యులు, ఐరాల మండలం మండల అధ్యక్షుడు జి .హరిబాబునాయుడు,ఐరాల జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు, కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్లు మణి నాయుడు, మోహన్ రెడ్డి, మధుసూదన్ రావు, పూర్ణచంద్రరావు, బుజ్జి రెడ్డి, మాజీ జెడ్పిటిసి లత, బాలకృష్ణారెడ్డి,స్థానిక నాయకులు, ప్రజాప్రతి నిధులు, ఆలయ ఉభయదారులు, ఏఈఓ రవీంద్రబాబు, ఈ ఈ వెంకటరమణారెడ్డి,సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిట్టిబాబు, రవి,అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# “సాహితీవేత్త గుంటూరు శేషేంద్ర శర్మ వర్ధంతి “

## నివాళులర్పించిన కుటుంబీకులు స్థానికులు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మే 30



తోటపల్లి గూడూరు కు చెందిన బహుభాషా వేత్తకవి విమర్శకుడు, అనేక రచనల ద్వారా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని ఎన్నో పురస్కారాలు అందుకున్న గుంటూరు శేషేంద్ర శర్మ వర్ధంతి పురస్కరించుకొని వారి కుటుంబీకులు బంధుమిత్రులు శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఆయన రచించిన నా దేశం నా ప్రజలు, ఆధునిక మహాభారతంనీర్రై పారిపోయింది కవితా సంపుటాలుకవి సేన మేనిఫెస్టో, అరవిందుని సావిత్రి కాల రేఖ ప్రసిద్ధ గ్రంథాలు ప్రజాదరణ పొందాయి. ఆ మహనీయుని తోటపల్లి గూడూరు సాహితీపరులు మరపురాని వ్యక్తిగా కొనియాడడం విశేషం

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 30



బంగారుపాళ్యం మండల పరిధిలోని చెన్నై బెంగళూరు జాతీయ రహదారి మొగిలి సిని ఫుడ్ ఫ్యాక్టరీ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది వివరాలు ఇలా ఉంది 23-5-2025వ తేదీ ఉదయం 5 గంటలకు మొగిలి ఘాట్లు సినీ ఫుడ్ ఫ్యాక్టరీ ఎదురుగా గుర్తుతెలియని వాహనము ఢీకొని ఓ వృద్ధునికి తలకు కుడి కాళ్ళకి తీవ్ర రక్త గాయలు కావడంతో ఇతనిని బంగారుపాళ్యం పోలీసులు 108 అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స పొం దుతూ బుధువారం మరణించినాడు బంగారు పాళ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు గుర్తుతెలియని వ్యక్తి ఆచూకీ తెలిస్తే బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు సెల్ నెంబర్ 9440796736 కు సమాచారం అందించాలను సీఐ తెలిపారు

# శ్రీకాళహస్తి వార్త దినపత్రిక పాత్రికేయులు మెహర్ ఆకస్మిక మరణం అత్యంత బాధాకరం



## - ఎక్స్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి:-

శ్రీకాళహస్తి వార్త దినపత్రిక పాత్రికేయులు సి.మెహర్ ఆకస్మిక మృతి చెందారు. కావున నేడు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉత్తరాజి శరవణ కుమార్,ఎంర్ మురళి యాదవ్,ఆషా కిరణ్, మాజీ పాలక మండలి సభ్యులు మున్నా రాయల్,యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్,మైనార్టీ అధ్యక్షులు పటాన్ ఫరీద్,ఫజల్, పెరుమాళ్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# వార్తా విలేకరి మెహర్ హఠాన్మరణం



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి:-

వార్తా దినపత్రిక తొట్టంబేడు మండల విలేకరి చిట్టత్తూరు మెహర్ కుమార్(45) శుక్రవారం హఠాన్మరణం చెందారు. ఆయన మృతి పట్ల శ్రీకాళహస్తి పాత్రికేయులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కొండమిట్టలోని నివాసానికి వెళ్లి మెహర్ భౌతిక కాయానికి నివాళులర్పించారు. 26 ఏళ్ల పాత్రికేయ ప్రస్థానంలో మెహర్ కుమార్ తనకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరుచుకున్నారు. నిబద్ధత, నిజాయితీ కలిగిన పాత్రికేయుడిగా మెహర్ సమాజంలోని వెతలపై అలుపెరగని అక్షర పోరాటం చేశారు. వివాద రహితుడు మెహర్ కుమార్ అర్ధాంతరంగా తనువు చాలించడంతో పాత్రికేయ లోకం విచారంలో మునిగిపోయింది. చిరకాల మిత్రుడిని అశ్రునయనాల మధ్య కడదాకా సాగనంపి వచ్చారు. మెహర్ అంత్యక్రియల్లో శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం.వేణుగోపాల్, కార్యనిర్వాహక కార్యదర్శి ధనశేఖర్, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన




పెళ్లకూరు స్వర్ణ సాగరం మే 30.

మధుమేహం, అధిక రక్తపోటు తదితర దీర్ఘకాలిక వ్యాధులపై శుక్రవారం చిల్లకూరు గ్రామం నందు పెళ్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర మాట్లాడుతూ రక్తపోటు, మధుమేహం, హృదయ సంబంధిత వ్యాధులు పట్ల బహు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమతుల్య పోషక ఆహారం, వ్యాయామం, ఒత్తిడిని అధికమించే ఆరోగ్యకరమైన జీవనశైలి యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా అధికమవుతున్న వ్యాధులను నివారించడంలో జీవన శైలి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మన దేశం ప్రపంచ మధుమేహం రాజధానిగా మారుతుందని, పెరుగుతున్న అధిక రక్తపోటు, మధుమేహ భారాన్ని ఎదుర్కోవడానికి జీవన శైలి మార్పులు అవసరమని వివరించారు. అందులో భాగంగా ఉచిత వైద్య చికిత్సలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సుజాత, డాక్టర్ జితేంద్ర, పీహెచ్ఎన్ విజయలక్ష్మి, హెచ్ విరూత్ వినయా, ఏఎన్ఎం భూలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్సిడీ పై మామిడి రైతులకు పండు ఈగ బుట్టలు పంపిణీ



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 30

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం, తవణంపల్లి,ఐరాల మండలాలలోని మామిడి రైతులకు సబ్సిడీపై పండు ఈగ బుట్టలను పంపిణీ చేసినట్లు ఉధ్యానఆధికారిణి సాగరిక తెలిపారు పండు ఈగ బుట్టలు కావాల్సిన రైతులు 1 ఎకరాకు 8 బుట్టలు 2.5 ఎకరాలకు 40 బుట్టలు సబ్సిడీ పై అందిస్తామని పండు ఈగ బుట్టలు కావాల్సిన రైతులు తమ పొలం పాసుబుక్కు,ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకుని బంగారుపాళ్యం తహసీల్దార్ కార్యాలయం పక్కనున్న రైతు సేవా కేంద్రం నందు ఒక బుట్ట 11 రూపాయలకు పండు ఈగ బుట్టలు సోమవారం నుండి పంపిణీ చేయబడునని ఈ అవకాశాన్ని మండలం లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానశాఖ అధికారిని సాగరిక తెలిపారు

# ఏర్పేడు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు గా కూనాటి రమణయ్య యాదవ్



స్వర్ణసాగరం-ఏర్పేడు:-

ఏర్పేడు మండల వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులుగా కూనాటి రమణయ్య యాదవ్ వరుసగా రెండవ సారి నియమితులయ్యారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం మండల కమిటి నియామక ఉత్తర్వులు జాబితాను విడుదల చేశారు. తనపై నమ్మకం ఉంచి మరోసారి అధ్యక్షుడు గా తనకు అవకాశం ఇచ్చిన శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. మండలంలో పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తానన్నారు.

# శ్రీ మొగిలీశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 30

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి గ్రామంలో వెలసియుండు శ్రీ కామాక్షి సమేత శ్రీ మొగిలీశ్వరస్వామి దేవస్థానమునకు సంబంధించిన హుండీల లెక్కింపు కార్యక్రమం(పరాకామణి) శుక్రవారం చిత్తూరు దేవాదాయ శాఖ డివిజన్, తనఖీదారులు యస్ .సుమనప్రియ వారి పర్యవేక్షణలో, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త యమ్.బి.విజయకుమార్, కార్యనిర్వహణాధికారి ఎ.మునిరాజు ల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరిగినది.83 రోజులకు గాను దేవస్థానం హుండీల ద్వారా ఆదాయం మొత్తం రు 3,69,355.00లు ఆదాయం రావడం జరిగినదని ఆలయ ఈఓ మునిరాజు తెలిపారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు మంజునాథ్,ధనుంజయ, పాల్గొనడం జరిగినది.

# రెండో పెళ్లి చేసుకున్న వ్యక్తికి జైలు శిక్ష జరిమానా



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 30

మొదటి భార్యకు తెలియకండ మరో పెళ్లి చేసుకున్న బంగారుపాళ్యం మండలం సదకుప్పం గ్రామానికి చెందిన హేమంత్ 2020 సంవత్సరంలో తన భార్య విజయ కు తెలియకుండా రెండవ వివాహం చేసుకున్నాడు హేమంత్ మొదటి భార్య విజయ పిర్యాదు మేరకు బంగారుపాళ్యం పోలీసులు కేసు నమోదు చేయగా శుక్రవారం చిత్తూరు కోర్టు హేమంత్ కు ఒక సంవత్సరం జైలు శిక్ష 1000 రూపాయలు జరిమానా విధించినట్లు బంగారుపాళ్యం సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు

# కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీసిద్ధరామయ్య ని కలిసిన



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 30

చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం గౌరవ అధ్యక్షులు గోపి గౌడ్ శుక్రవారం కర్ణాటక ఏఐసిసి జనరల్ సెక్రటరీ హర్యానా రాష్ట్ర ఇన్చార్జి,మాజీ యం.పి.ప్రస్తుత బెంగళూరు ఎమ్మెల్సీ హరిప్రసాద్,కర్ణాటక గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ జమీర్ అహమ్మద్ ఖాన్,కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ధరమ్ సింగ్ కుమారుడు ఎమ్మెల్సి శ్రీ విజయ్ సింగ్, కర్ణాటక ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు ఎమ్మెల్సి నజీర్ అహ్మద్ తో కలిసి కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీసిద్ధరామయ్య ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసారు.ఈసందర్భంగా కర్ణాటక రాష్ట్రం లో వున్న ఈడిగ సమాజం ను అన్ని విధాలుగా ఆదుకోవాలని, ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం లో బ్రాందీ షాపులు లైసెన్సు ఫీజు రెట్టింపు డబుల్ చేసి నందున బ్రాందీ షాపుయజమానులు ఆర్థికంగా ఇబ్బందుల్లో వున్నారని కావున బ్రాందీ షాపులు లైసెన్సు ఫీజు తగ్గించాలని ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందజేశారు

# దళిత మహిళతో అనుచిత వ్యవహారాంపై నమోదైన ఎస్సీ/ఎస్టీ మరియు పోక్సో కేసు

రేణిగుంట స్వర్ణ సాగరం మే 30

రేణిగుంట మండలంలోని చెరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ శుక్రవారం నాడు తన కూతురికి జరిగిన అన్యాయానికి సంబంధించి న్యాయం కోరుతూ రేణిగుంట పట్టణ పోలీస్ స్టేషన్ కి ఆశ్రయించింది. బాధితురాలు తల్లి పోలీసు వారికి తెలిపిన వివరాల ప్రకారం తన కుమార్తె 10-05-2025 వ తేదీన కరకంబాడి గ్రామం దగ్గర గల అభిరుచి హెూటల్ నందు ఒంటరిగా ఉన్న సమయంలో ముద్దాయి అయిన ప్రసన్నకుమార్ అనే వ్యక్తి అనుచితంగా ప్రవర్తించనందున బాధితురాలకు న్యాయం కోరుతూ రేణిగుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కొరకు ఆశ్రయించగా రేణిగుంట పోలీస్ ఇన్స్పెక్టర్ జయచంద్ర ముద్దాయి ప్రసన్న కుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు పాక్సో యాక్ట్ మరియు ఎస్సీ ఎస్టీ యాక్ట్ పరిధిలో కేసు నమోదు చేసి దర్యాప్తు చస్తున్నట్లు తెలిపారు.

# ఏ ఒక్కరికి ఒక రూపాయి ఇవ్వద్దు..

- ప్రజా పాలనలో అవినీతి సహించం
- ఇసుక దొంగల్ని పట్టుకోండి.
- ఇందిరమ్మ ఇండ్లకు తక్కువ ధరకు ఇసుక అందించాలి

స్వర్ణ సాగరం డోర్నకల్ మే 30

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అన్నారు. శుక్రవారం డోర్నకల్ లో కళ్యాణ లక్ష్మి చెక్కులు,ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ జరిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను డబ్బు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులు, ఉద్యోగులు,పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని సీఎం రేవంత్ రెడ్డి, పాలనలో ప్రతి అర్హుడికి లబ్ధి చేకూతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు.అధిక ధరలకు ఇసుకను కొనుగోలు చేసి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు.ప్రజా పాలనలో అవినీతిని సహించేది లేదని తేల్చి చెప్పారు.ఇసుక అక్రమార్కులను పట్టుకోవాలని అధికారులకు ఆదేశించారు. తాసిల్దార్ ఇమ్మానియేల్,ఎంపీడీవో శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, మాదా శ్రీనివాస్, తాళ్లూరి గంగాధర్, తాళ్లూరి హనుమ, శీలం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సుమేర్ జైన్, కాలా రవీందర్ రెడ్డి,మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కోటిలింగం,మండల అధ్యక్షుడు జగదీష్,రెడ్డబోయిన శంకర్,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర వెంకన్న,దబ్బ శ్రీను, తారాచందు, నాని యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి స్వాధీనం వ్యక్తి అరెస్ట్




గుడిపాల స్వర్ణ సాగరం మే 30

మండలంలోని గొల్లమడుగు చెక్పోస్ట్ సమీపంలో ఓ వ్యక్తి వద్దనుండి గంజాయి స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు ఒడిశా రాష్ట్రం భద్రక్ జిల్లాకు చెందిన నిందితుడు అశోక్ దాస్ చిత్తూరు గాజులపల్లి లోని గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేస్తూ ఇటీవల తన సొంత రాష్ట్రం ఒడిశాకు వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు ఒక కేజీ గంజాయిని 3000తీసుకువచ్చి ఇక్కడ 20వేలకు పైగా అమ్ముకొని అక్రమార్జన పొందుతున్నట్లు ఎస్సై తెలిపారు ఈ సందర్భంగా పోలీసులకు అందిన సమాచారం మేరకు మండలంలోని గొల్లమడుగు చెక్పోస్ట్ సమీపంలో నిందితుడు అశోక్ దాస్ పట్టుబడినట్లు ఆయన తెలిపారు నిందితుడు వద్ద నుండి 1.2 కేజీ గంజాయి చేసుకున్నట్లు ఆయన తెలిపారు అనంతరం ఎస్ఐ రామ్మోహన్ గుడిపాల తహసిల్దార్ జయంతి కు సమాచారం అందించడంతో ఆమె సంఘటన స్థలానికి చేరుకోవడంతో తహసిల్దార్ సమక్షంలో అశోక్ దాస్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమా సాయి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# నాగలాపురం టిడిపి మండల అధ్యక్షుడు పదవికి తీవ్ర పోటీలు


( నాగలాపురం) మే 30

ఎన్నికల సమయంలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం దక్కించుకోవడం జరిగింది ఇందులో భాగంగా ఈ ఎన్నికలలో కష్టపడి పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు గుర్తింపు పొందేలా అధిష్టానం పదవులు ఇచ్చేందుకు చర్యలు చేపట్టుతుంది ఈ సందర్భంగా నాగలాపురం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష పదవిని దక్కించుకోవడానికి కొందరు నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు ఇందులో కొంతమంది నాయకులు వాళ్ల అనుచరులతో కలిసి నాగలాపురం మండలంలోని 19 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న తెలుగుదేశం సీనియర్ నాయకులను మరియు కార్యకర్తలను రాత్రి వేళలో వాళ్ల ఇండ్ల దగ్గరికి వెళ్లి తాను మండల అధ్యక్ష పదవిని ఆశిస్తున్నాను మీ సహాయ సహకారాలు మాకు అందించాలని వాళ్ల మద్దతు కోరుతున్నారు ఇలా నాయకులు కొంతమంది ఒకరికి తెలియకుండా ఒకరు గ్రామాల్లో వెళ్లి అడగడంతో గ్రామాల్లో ఉన్న నాయకులకు కార్యకర్తలకు ఎవరికి సహాయం చేయాలో దిక్కుతోచని స్థితిలో పడ్డారు అదేవిధంగా ప్రస్తుతం ఉన్న మండల అధ్యక్షుడు తన పదవిని మళ్ళీ దక్కించుకోవడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం కానీ ప్రతినిత్యం రాత్రి సమయంలో అధ్యక్ష పదవి కోసం గ్రామాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు దగ్గరికి వెళ్లి ప్రదక్షిణ చేయడం జరుగుతూనే ఉందని సమాచారం ఈ మండల అధ్యక్ష పదవి సీనియర్లకే దక్కుతుందా లేకుంటే జూనియర్ యువ నాయకులకు దక్కుతుందా వేచి చూడాల్సిందే

# జొన్నవాడ మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలలో పల్లకీ శోభ..

## ఉభయకర్తలగా జొన్నవాడ మాజీ ట్రస్టీ శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి, జయలక్ష్మి దంపతులు...

కోవూరు, స్వర్ణ సాగరం , మే 31:



ప్రముఖ శైవక్షేత్రమైన జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక శోభతో, అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన వడాయతీ ఉత్సవాలు, పల్లకీ సేవ భక్తులందరికీ కన్నుల పండుగగా నిలిచింది. ఈ అద్భుత ఆధ్యాత్మిక వేడుకకు ముఖ్యంగా, అమ్మవారి భక్తులు, జొన్నవాడ మాజీ ట్రస్టీ శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి, జయలక్ష్మీ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు... నిత్యం జొన్నవాడ స్వామి అమ్మవార్ల సేవలో.....శింగా రెడ్డి లక్ష్మీ నరసారెడ్డి నిత్యం జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవారి సేవలో ఆరు దశాబ్దాలకు పైగా నిమగ్నమై దేవస్థాన అభివృద్ధి, ఆస్తుల పరిరక్షణ , భక్తులకు సౌకర్యాల కల్పన ధ్యేయంగా నిస్వార్థంగా పనిచేస్తున్నారు. ఆయన అడుగుజాడల్లో ఆయన సతీమణి శింగారెడ్డి జయలక్ష్మీభక్తి, అంకితభావం తో ఆయన వెంట నడుస్తూ ముందుకెళ్తున్నారు. ఈ దంపతులు నిత్యం జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయ సేవలో ఉంటారు.... లి విశేష పూజలు..ఉదయం వేళ అమ్మవారికి నిర్వహించిన నవవరణపూజ, స్వామివారి మహన్యాసపూర్వక అభిషేకాలు అశేష భక్తజనానికి అలౌకికానందాన్ని కలిగించాయి.. వేద మంత్రోచ్ఛారణలు, పుణ్యజలాల అభిషేకాలు, దివ్యమైన పుష్పాలతో కూడిన అర్చనలు దేవస్థాన ప్రాంగణాన్ని దివ్య కాంతితో నింపాయి. సాయంత్రం జరిగిన శాంతి ఉత్సవ అలంకారం, రంగురంగుల పుష్పాలతో, విద్యుద్దీపాలతో అలంకరించిన అమ్మవారి పల్లకీ సేవ చూడముచ్చటగా సాగింది. వడాయితీ ఉత్సవానికి శింగా రెడ్డి లక్ష్మీనరసారెడ్డి, జయలక్ష్మీ దంపతులు ఈ పల్లకీ సేవలో ప్రత్యేకంగా పాల్గొని, భక్తిపారవశ్యంతో పల్లకీ వెంట నడిచారు. వారి భక్తి భావం ఇతర భక్తులకు స్ఫూర్తిగా నిలిచింది. ఈ అద్భుత దృశ్యం భక్తులకు మరుపురాని ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది.

లిజొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆశీస్సులతో ఈ బ్రహ్మోత్సవాలు విజయవంతంగా కొనసాగుతూ, భక్తులందరికీ ఆనందాన్ని, ఆధ్యాత్మికతను అందిస్తున్నాయి.

# శ్రీ మదన వేణు గోపాల స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ




## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం మే 30

శ్రీ మదన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు శ్రీ గిరి రాజు నరసింహబాబు,టిడిపి నాయకులు బండ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక





# విజయ్ దేవరకొండకు కాంతారావు స్మారక పురస్కారం

## స్పందించిన నటుడు

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నటుడు విజయ్ దేవరకొండకి 'కాంతారావు స్మారక పురస్కారం' ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తనకు ఈ అవార్డు ప్రకటించడంపై విజయ్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలను తెలియజేస్తూ విజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2025లో నాకు కాంతారావు స్మారక పురస్కారం రావడం చాలా గౌరవంగా ఉంది. నట ప్రపూర్ణ కాంతారావు గారి పేరు మీద ఈ అవార్డు రావడం నా అదృష్టం. తెలంగాణ ప్రభుత్వానికి, జ్యూరీకి, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికీ నా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నాను". అలాగే, 2016లో వచ్చిన పెళ్లిచూపులు సినిమాకి 2వ ఉత్తమ చిత్రంగా అవార్డు రావడం కూడా సంతోషంగా ఉంది. పెళ్లిచూపులు ఎప్పటికీ నా గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది. నా అభిమానులందరికీ, ఇది మీకోసమే. మీ ప్రేమ నాకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంది. నా కుటుంబ సభ్యులకి, డైరెక్టర్స్‌కి, నా టీమ్‌కి.. ఈ ప్రయాణంలో నాతో ఉన్నందుకు ధన్యవాదాలు. ఎప్పటికీ కృతజ్ఞుడిని. ఇట్లు మీ విజయ్ దేవరకొండ అంటూ విజయ్ రాసుకొచ్చాడు.

# జార్జియాలో 'అఖండ 2'

## షూటింగ్ వీడియో వైరల్

నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున్న సంచలన చిత్రం 'అఖండ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమా కీలక షెడ్యూల్ కోసం చిత్ర బృందం జార్జియా చేరుకుంది. అక్కడ బాలయ్యపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. 'అఖండ' సృష్టించిన ప్రభంజనం తర్వాత, దాని సీక్వెల్ 'అఖండ 2' (అఖండ 2 -తాండవం) పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించిన చిత్ర యూనిట్, ఇప్పుడు జార్జియాలోని సుందరమైన ప్రదేశాలను ఎంచుకుంది. బోయపాటి శ్రీను ఈ యాక్షన్ బ్లాక్‌లను అత్యంత భారీ ఎత్తున ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో విదేశీ ఫైటర్స్ కూడా పాల్గొననున్నారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు ఈ జార్జియా షెడ్యూల్‌లోనే బాలయ్య రెండో పాత్రకు సంబంధించిన ఒక భారీ ట్విస్ట్ కూడా రివీల్ అవుతుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా, యంగ్ హీరో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నారు. బాలయ్య మరోసారి అఘోరి పాత్రలో ప్రేక్షకులను మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. గతంలో 'గౌతమిపుత్ర శాతకర్ణి' షూటింగ్ కూడా జార్జియాలో జరిగింది. ఇప్పుడు 'అఖండ 2' వంటి భారీ పాన్ ఇండియా చిత్రానికి కూడా అదే లొకేషన్ ఎంచుకోవడంతో, విజువల్స్ అద్భుతంగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సినిమా 2025 సెప్టెంబర్ 25న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.








# ఆయన కొడుకొచ్చాడని చెప్పు

## 'భైరవం' విడుదల రోజున మంచు మనోజ్ ఎమోషనల్ పోస్ట్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం భైరవం. మంచు మనోజ్, నారా రోహిత్ కీలక పాత్రల్లో కనిపించారు. తమిళంలో సూపర్ హిట్టైన 'గరుడన్' చిత్రానికి ఇది రీమేక్‌గా వచ్చింది. 'నాంది', 'ఉగ్రం' వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన విజయ్ కనకమేడల ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధా మోహన్ ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమా సమ్మర్ కానుకగా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా నేడు విడుదల కాగా.. ఈ సందర్భంగా మంచు మనోజ్ ఆసక్తికర పోస్ట్‌ను పెట్టాడు. ఈ సినిమాకు మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ రావడంతో ఆనందంలో ఉన్న మంచు మనోజ్ ఒక ఎమోషనల్ పోస్ట్‌ను పంచుకున్నాడు. తన తండ్రి మోహన్ బాబు పెద్ద రాయుడు ఫొటోను తీసుకుని పక్కన భైరవంలోని తన గజపతి పాత్ర ఫొటోను ఎడిట్ చేసి పెట్టాడు. దీనికి 'ఆయన కొడుకు వచ్చాడని చెప్పు' అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. మరోవైపు భైరవం సినిమా చూసిన ప్రేక్షకులు మంచు మనోజ్ కమ్ బ్యాక్ ఇచ్చాడంటూ కామెంట్స్ చేస్తున్నారు. దాదాపు ఏడేళ్ల తర్వాత మనోజ్ మంచి హిట్టు కొట్టాడంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌లో పాల్గొన్న నటి



అర్చనా సింగ్... తెలుగు ప్రేక్షకులకు ఈ పేరు కొత్తగా అనిపించినా, కన్నడ, తమిళ, మలయాళ చిత్ర పరిశ్రమల్లో ఆమె ఓ సుపరిచిత నటి. కన్నడలో కాంతామణిగా పేరొందిన అర్చనా, ఇటీవల హిమాలయాల్లోని "ఎవరెస్ట్ బేస్ క్యాంప్" సాహస యాత్రలో పాల్గొని తన ధైర్యాన్ని చాటింది. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనేదే తన లక్ష్యమని చెప్పకనే చెప్పింది. ఎం.బి.ఏ. పట్టభద్రురాలైన అర్చనా, సినిమా అవకాశాల కోసం ప్రయత్నిస్తూనే, "విప్రో", "ఐ.టి.సి. గ్రూప్ ఆఫ్ హోటల్స్", "కింగ్ ఫిషర్", "జెట్ ఎయిర్‌లైన్స్" వంటి ప్రముఖ సంస్థల్లో ఎయిర్ హోస్టెస్‌గా పనిచేసింది. కన్నడ, తమిళ చిత్రాల్లో నటించిన ఈ అందాల నటి, తెలుగులో "దమయంతి – కౌశిక్ వర్మ" చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం "మై ఫాదర్ – మై హీరో" అనే చిత్రంతో మలయాళంలో అరంగేట్రం చేస్తోంది, ఈ చిత్రం ఇంగ్లీష్‌లోనూ రూపొందుతోంది. శాస్త్రీయ నృత్యంలో నైపుణ్యం కలిగిన అర్చనా, సమయం దొరికినప్పుడల్లా నృత్య ప్రదర్శనలు కూడా ఇస్తుంది. కన్నడ, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్‌లలో స్వేయవంతంగా మాట్లాడే ఆమె, తెలుగు, తమిళ భాషల్లోనూ పట్టు సాధించింది. ㅁ